# కరీంనగర్ వార్త



ఆదివారం 2, అక్టోబర్ 2022 16 పేజీలు


## కేసీఆర్ కుటుంబంలో సజ్జల చిచ్చులు




2వ పేజీలో...

## వేములవాడలో
# పూల సంబురం



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రతి ఇల్లు పూల పరిమళంగా మారింది. పట్టణ కూడళ్ళలో మధురంగా వినిపించిన పాటలకు అందరూ జతకలిసి నారీ శక్తి స్ఫూర్తిగా అడుగులు వేశారు. కులాలకు అతీతంగా జరుపుకున్న పండుగ ఆత్మీయతకు అద్దం పట్టాయి. 7 రోజుల పాటు ఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలైన సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి. వేములవాడ పట్టణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. 22 లక్షల రూపాయలతో మున్సిపల్ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.

- అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- తీరొక్క రంగుల బతుకమ్మలతో ఆడపడుచులు
- కోలాటాలు డీజేలతో మార్మోగిన వేములవాడ
- వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై, ఎమ్మెల్యే రమేష్‌బాబు, కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

2 లో..

## వైభవంగా కరీంనగర్
# కళోత్సవాలు



రెండోరోజు సందడి చేసిన కళాకారులు, అలరించిన ప్రదర్శనలు

ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశ్‌రాజ్

2వపేజీలో...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రెండో రోజు కరీంనగర్ కళోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివిధ రాష్ట్రాలు, దేశాల కళాకారులు చేసిన సాంప్రదాయ నృత్య ప్రదర్శలు, సినిమా, జానపద గేయాలపై నృత్యాలు దుమ్మురేపాయి. ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీకెండ్ కావడం, సెలవురోజులకు తోడు సకుటుంబ సపరివారమేతంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంకు భారీగా తరలివచ్చారు. యాంకర్‌గా శ్యామల వ్యవహరించారు. రెండోరోజు కళోత్సవాలకు ముఖ్య అతిథిగా సినీ నటుడు ప్రకాశ్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కళలను ఆదరించేదే తెలంగాణ రాష్ట్రమన్నారు. కెసిఆర్ అంటేనే కరీంనగర్ అని ఆయనకు ప్రకాశ్ రాజ్ అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. ఆదివారం ముగియనున్న కరీంనగర్ కళోత్సవాల్లో రెట్టింపు సందడి ఉంటుందని, ముఖ్య అతిథిగా మంత్రి కెటిఆర్ హాజరు కానున్నారని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశ్ రాజు మాట్లాడుతూ పల్లె, ప్రతిభ అంటేనే గోదావరి అనుకునే రోజుల నుంచి తెలంగాణ ప్రపంచానికే ఆదర్శంగా మారిందన్నారు.

## బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సింగరేణి సిఅండ్ఎండి
# వీడియో కాన్ఫరెన్స్

ఆర్జీ I నుంచి పాల్గొన్న డైరెక్టర్, జీఎంలు, ఇతర అధికారులు




2 లో..

**గోదావరిఖని, ప్రభాత వార్త:** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ అన్ని ఏరియాల జిఎంలతో ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, మెరుగైన రక్షణ చర్యలకు ప్రణాళికలు, కార్మికుల ఆరోగ్యం, సంక్షేమంకు సంబంధించి పలు విషయాల గురించి వీడియో కాన్ఫరెన్స్‌ను శనివారం నిర్వహించారు.

# బతుకమ్మ తెలంగాణ సంస్కృతి ప్రతీక

జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే బతుకమ్మ పండుగ ఔన్నత్యం, విలువలు సమున్నతమని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. శనివారం రాత్రి జ్యోతిబాపూలే (సర్కస్ గ్రౌండ్)లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య బతుకమ్మలో ఆయన పాల్గొన్నారు. జడ్పీ సీఈవో ప్రియాంక, డిఎంహెచ్‌వో జువేరియాలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నా పెద్ద తేడా లేకుండా అత్యంత వైభవోపేతంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అన్నారు.



2 లో..

# కేసీఆర్ కుటుంబంలో సజ్జల చిచ్చులు

మొదటి పేజీ తరువాయి

**–టిఆర్ఎస్ జోలికి వస్తే ఊరుకునేది లేదు**

**- వైఎస్సార్‌సిపి బిజెపికి బి పార్టీగా నిలుస్తోంది - మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబంలో వైఎస్సార్‌సిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి, అమర్నాథ్‌రెడ్డిలు చిచ్చులు పెట్టాలని చూస్తున్నారంటూ రాష్ట్ర బీసీ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. కరీంనగర్‌లో శనివారం మంత్రి మీసేవ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఏపీ ప్రభుత్వ వైఫల్యాల్ని కప్పిపుచ్చుకునేందుకు పచ్చని తెలంగాణలో చిచ్చుపెట్టవద్దని ఏపి నాయకులకు మంత్రి సూచించారు. కేసిఆర్‌ను విడదీసేలా ఏపి మంత్రులు అమర్నాథ్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఏపి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేస్తున్న ప్రకటనలపై విరుచుకుపడ్డారు. యావద్దేశం కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటుందని, మహారాష్ట్ర, కర్నాటక, ఏపి రాష్ట్రాల్లో కెసిఆర్ నాయకత్వ కావాలని ఫ్లెక్సీలు వెలిసిన వార్తల్ని ప్రస్తావించిన గంగుల కెసిఆర్ సారథ్యంలోని జాతీయ పార్టీ ఏర్పాటు తర్వాత ఖచ్చితంగా ఏపిలో పాగా వేస్తామన్నారు. టిఆర్ఎస్ అంటే ఒక కుటుంబం లాంటిదని , కెసిఆర్ ఆ కుటుంబానికి తండ్రిలాంటి వారన్నారు. కుటుంబంలో నుంచి ఒక్కరిని వేరుచేసే కుట్రలు ఫలించవన్నారు. వైఎస్సార్‌సిపి ప్రభుత్వం బిజెపికి బి టీంలా పనిచేస్తూ ఎదురించే ధైర్యం లేకుండా రైతుల పొట్టగొట్టేలా మీటర్లు పెట్టిందని విమర్శించారు. ఏపి ప్రభుత్వం ఎక్కడా ధైర్యంగా బిజెపిని ఎదిరించిన ప్రశ్నించిన ధాఖాలాలు లేవన్నారు. ధైర్యంగా బిజెపిని కెసిఆర్ ప్రశ్నించారని గుర్తుచేశారు. పాలనావైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కెసిఆర్ కుటుంబంపై కుట్రలకు దిగారన్నారు. సింగరేణిలో, కరెంటులో ఏపి చొరబాటు ఏంటని ప్రశ్నించారు. దేశానికి మార్గదర్శకంగా ఎదుగుతున్న తెలంగాణను ఓర్వలేకుండా బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వైసిపి జతకలిసిందన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల కన్నా తెలంగాణ పథకాలు ఎలా ఆదర్శమో అలాగే ఏపి విషయంలోనూ హరీష్‌రావు మాట్లాడారని, దీన్ని ఎదుర్కొనే దమ్ము లేకనే వ్యక్తిగత హననం చేస్తున్నారన్నారు. 2014కు ముందు సజ్జల ఎక్కడున్నారని, జగన్ కుటుంబంలో ఉడుములా చేరి తల్లిని కొడుకుని అన్నని చెల్లిని విడదీసినట్లుగా ఇక్కడ చేస్తామంటే కుదరదన్నారు. అమరావతి నుంచి హైదరాబాద్‌లోకి వలసలు వస్తున్నారని, ఏపి నుంచి తెలంగాణ వచ్చిన వాళ్లను తిరిగిరమ్మని అడిగితే వస్తారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారుడిగా ఉండి రెండు, మూడు రాజధానులకు సలహాలిచ్చుకోవాలని, తెలంగాణ వ్యవహారాల్లో తలదూర్చొద్దని ఘాటుగా బదులిచ్చారు. సమావేశంలో మంత్రి గంగులతో పాటు మేయర్ సునీల్‌రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, ముఖ్య నేతలు చల్ల హరిశంకర్, అనిల్ పాల్గొన్నారు.

# వేములవాడలో పూల సంబురం

మొదటి పేజీ తరువాయి

తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వాడవాడలా కోలాటపాటలు మధ్య మహిళలు బతుకమ్మ ఆడి పాడారు. యువతులు సెల్ఫీలకు ఉత్సాహం చూపారు. వేములవాడలో మిగతా ప్రాంతాలకు భిన్నంగా ఏడో రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తంగేడు, గునుగు పూలు, బంతిపూలు పట్టుకుచ్చులతో పాటు వివిధ రకాల ప్రకృతి పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటారు. బతుకమ్మలో గౌరమ్మను ఉంచి పాటలు పాడి ఆటలు ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో మహిళలు తమ కష్టసుఖాలు ప్రేమ స్నేహం బంధం ఆప్యాయతలు భక్తిభయం చరిత్ర పురాణాలు మేళవించాయి. జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రాజన్న ఆలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్, విమలక్క తదితరులు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

**బతుకమ్మ తెప్ప వద్ద మిరుమిట్లు గొలిపిన విద్యుత్ కాంతులు...:** సద్దుల బతుకమ్మ వేడుకల కోసం బతుకమ్మ వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు మిరుమిట్లు గొలిపాయి. బతుకమ్మ ఆడే ప్రాంతంలో హైమాస్ లైట్లతో లైటింగ్, సీరియల్ బల్బుల ఏర్పాటు చేశారు. బతుకమ్మ తెప్ప వద్దకు రావడానికి మున్సిపల్ ఆధ్వర్యంలో ద్వారం సుందరంగా తీర్చిదిద్ది ఆడపడుచులను ఆహ్వానించారు. ప్రత్యేక స్టేజీపై రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు బతుకమ్మ నిమజ్జనం చేయడానికి వచ్చిన మహిళలకు స్వాగతం పలికారు.

**ప్రత్యేక పోలీసు బందోబస్తు...:** వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి వాహనాలు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని కూడళ్ళలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ తిరిగారు.

# వైభవంగా కరీంనగర్ కళోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టకుండా పోరాడి సాధించిన కెసిఆర్ దేశంలోనే గొప్ప నాయకుడని కొనియాడారు. తెలంగాణ యాసను, బాషను కామెడీ అనుకునే రోజుల నుంచి కళలకు, కళాకారులకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అనంతరం జానపద గాయని కనుకవ్వను, ఇతర కళాకారులను సన్మానించారు. డిజె టిల్లు పాటపై ప్రకాశ్‌రాజ్ స్టెప్పులేసి ఉర్రూతలూగించారు. మేయర్ సునీల్‌రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, జడ్పీ సిఈవో ప్రియాంక సిపి సత్యనారాయణ, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు తదితరులున్నారు.







# స్వచ్ఛ సర్వేక్షన్‌లో నగరపాలకసంస్థకు 67 వ ర్యాంకు

**కరీంనగర్ కార్పోరేషన్, ప్రభాతవార్త:** స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నగరాలు పట్టణాల పరిశుభ్రతపై ప్రతి సంవత్సరం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీ పరీక్షలో కరీంనగర్ నగరపాలక సంస్థ 67 వ ర్యాంకు సాధించింది. లక్ష నుంచి 3 లక్షల జనాభా గల కోటగిరీలో కేంద్ర ప్రభుత్వం శనివారం ఢిల్లీ వేదికగా ప్రకటించింది. కరీంనగర్ నగరపాలక సంస్థ గత సంవత్సరం 74వ ర్యాంకు సాధించగా ఈ యేడాది 67వ ర్యాంకు సాధించింది. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ పరిశుభ్రతలో ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తసేకణ, రహదారుల శుభ్రత, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, వాటి పరిశుభ్రత, నగర సుందరీకరణ, నగరంలోని మార్కెట్లు, రెసిడెన్షియల్ ఏరియాలు, డ్రైనేజీల శుభ్రత, సురక్షిత మంచి నీటి సరఫరా, ప్రతి రోజు పరిశుభ్రత పనులు, అండర్ గ్రౌండ్ గార్బేజ్ డూపర్ బిన్స్, సిటిజన్స్ సర్వే కేటగిరీ కింద నగరానికి ర్యాంకు ప్రకటించింది. ఈ సందర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థకు 67వ ర్యాంకు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో వచ్చే సంవత్సరం 20లోపు ర్యాంకు సాధిస్తామని తెలిపారు.



# పెట్రోల్ బంకులో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరా అధికారి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివిధ పెట్రోల్ బంకులలో జిల్లా పౌరసరఫరా అధికారి ఆదేశాల మేరకు అధికారులు అకస్మిక తనిఖీ చేపట్టడం జరిగింది. ఇట్టి తనిఖీలో భాగంగా బంకుకు సంబందించిన ఇంధనము సరఫరా చేయు ట్యాంకర్, స్టాక్ రిజిస్టర్, అమ్మకం, కొనుగోలు రిజిస్టర్లును పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నిబంధనలు అతిక్రమించవద్దని, ఫిర్యాదుల గురించి సంబందిత అధికారుల చరవాణి నెంబర్లు ఏర్పాటు చేయాలని, బోర్డులు పెట్టుటకు సూచించారు. ప్రతి నెల 5వ తేదిలోగా ఫారం–సి నివేధికలు జిల్లా పౌరసరాఫరా అధికారి కార్యాలయంలో సమర్పించాలని, బంకులలో స్త్రీలకు, పురుషులకు టాయిలెట్స్, త్రాగునీరు, వాహనాల టైర్లలో ఉచితంగా గాలి నింపాలని సూచించారు. పెట్రోల్ కొలమానంలో మోసాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు చేపట్టుతామని హెచ్చరించినారు. నిబంధనలు పాటించని బంకులకు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఇట్టి తనిఖిలో జగిత్యాల జిల్లా పౌరసరాఫరాల అధికారి, మల్యాల పౌరసరాఫర నాయబ్ తహశీల్దార్ , పౌరసరాఫర ఇన్స్పెక్టర్ జగిత్యాల, మల్యాల అధికారులు ఉన్నారు.

# బతుకమ్మ తెలంగాణ సంస్కృతి ప్రతీక

మొదటి పేజీ తరువాయి



బతుకమ్మ తెలంగాణ సంస్కృతి ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, జి.వి శ్యాం ప్రసాద్‌లాల్, జిల్లా ప్రధానాసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ జ్యోతి, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు. అనంతరం రెవెన్యూక్లబ్‌లో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆర్డీవో ఆనంద్‌కుమార్, కలెక్టరేట్ ఏవో నారాయణ, తహసీల్దార్‌లు, డిటిలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న సేవలో గవర్నర్ తమిళ్‌సై

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని శనివారం గవర్నర్ తమిళ్‌సై సౌందర్య రాజన్ దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ ఎస్పీ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందించగా, ఆలయ ఇంచార్జి ఈవో కృష్ణప్రసాద్ స్వామివారి తీర్థ ప్రసాదాలు చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం చారిత్రక ఆలయం అన్నారు. రాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతటి గొప్ప ఆలయం అభివృద్ధి చెందాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక నిధులతో రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి నాయకురాలు తుల ఉమ, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కుబడిగా సాగిన సర్వసభ్య సమావేశం

రామడుగు, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి కలిగేటి కవిత అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. సమావేశంలో భాగంగా మండలంలోని 23 సర్పంచులకు గాను కేవలం నలుగురు మాత్రమే హాజరుకాగా మిగతా సర్పంచులు బతుకమ్మ సంబరాల ఏర్పాటు దృష్ట్యా హాజరు కాలేదు. సమావేశానికి సరిపడా ఎంపిటిసి సభ్యుల కోరం ఉండడంతో సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎంపిటిసి సభ్యులు వివిధ శాఖల అధికారులతో సమస్యలపై మాట్లాడారు. వెదిర గ్రామంలో పెండింగ్‌లో ఉన్న కమిటీ భవనాలను పూర్తి చేయాలని చేసిన అభివృద్ధి పనులు సీసీ రోడ్ల బిల్లులను మంజూరు చేయాలని ఎంపిటిసి అనిల్ కుమార్ పంచాయతీ రాజ్ ఏఈ సచిన్‌ను కోరారు. మోతె గ్రామంలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంతో సుమారు 20 ఎకరాల వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లిందని రైతులకు పరిహారం చెల్లించాలని సర్పంచ్ అంబటి నారాయణ ఇరిగేషన్ ఇంజనీర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం గోపాల్‌రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మామిడి తిరుపతిని ప్రజాప్రతినిధులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడివో మల్హోత్రా, తహసీల్దార్ రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుతో రైతులకు అధిక లాబాలు

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



పామాయిల్ సాగుతో రైతులు అధిక లాభాలు ఆర్జించే అవకాశాలు ఉంటాయని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం మంథని మండలంలోని నాగారం గ్రామంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి వ్యవసాయ భూమిలో సాగుచేస్తున్న పామాయిల్ మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ వ్యవసాయ పంటలనుండి వాణిజ్యపంటవైపు దృష్టిసారించాలన్నారు. అదేవిధంగా పామాయిల్ సాగుతో రైతుల్లో ఆర్థిక స్వావలంబ వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హార్టికల్చర్ శాఖ ద్వార రైతులకు ఎప్పటికప్పుడు ఆధునిక పద్దతులపై అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. పంటల సాగుపైన యాజమాన్య పద్దతులపైన సబ్సీడీలపైన రైతులకు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ ద్వార సమాచారాన్ని అందిస్తున్నారని రైతుల కూడ ఆధునిక పద్దతులపైన అవగాహన కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిటిసి మిరియాల ప్రసాదరావు, టిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, మంథని విజయ్‌కుమార్, దయాకర్‌రెడ్డి , దేవళ్ల విజయ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఇల్లంతకుంట లో వైభవంగా కుంకుమ పూజ

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలంలోల దేవి శరన్నవరాత్రల్లో భాగంగా దుర్గ దేవి మండపంలో శనివరం శ్రీ హిందువాహిణి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ పూజలకు మహిళలు పెద్ద సంఖ్యలో హజరయ్యారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహరతులు సమర్పించారు పండితులు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ హిందువాహిణి అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ యువజన సంఘం అధ్యక్షుడు ఉప్పల అమరేందర్ యువజన సంఘల సభ్యులు గ్రామ మహిళలు భక్తులు పాల్గొన్నారు

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

### ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

కొడిమ్యాల ప్రభాతవార్త:




కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారంరోజున బతుకమ్మ సంబరాలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం సంజీవ్ గారు మాట్లాడుతూ మానవాళికి బతుకు నిస్తున్న ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేస్తూ బతుకమ్మ పండుగను తెలంగాణ నేలపైన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. తర్వాత విద్యార్థినీలు బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ పి. తిరుపతి, అధ్యాపకులు బాలకృష్ణరెడ్డి, నర్సయ్య, జయపాల్‌రెడ్డి, సుమన్, ప్రభాకర్, భాస్కర్, అనిల్, జయశీల, ప్రవీన్, బాలాజీసింగ్, ఆఫీస్ సిబ్బంది రవీందర్, రాజేశ్వరి, మొండయ్య, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

## అసలే ఇరుకు, ఆపై భారీ ట్రాఫిక్

### - ఆ రోడ్డు వెంట వెళ్లాలంటే స్థానికులు భయపడుతున్నారు

సిరిసిల్ల, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వ్యాపార వాణిజ్య సముదాయాలు కలిగిన ఇరుకు రహదారులు పట్టణ ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. పాత భవనాలు, నూతన భవన నిర్మాణాల్లో భవన యజమానులతో పాటు వ్యాపారులు నిబంధనలను బేఖాతర్ చేస్తున్నారు. సిరిసిల్ల మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో దుకాణదారులు యథేచ్ఛగా రహదారులను ఆక్రమించి వ్యాపారాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు జరపడంతో ఆయా రహదారుల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ముఖ్యంగా పండగ రోజుల్లో వాహనాలు నిలిపేందుకు చోటు లేకపోవడంతో వినియోగదారులకు ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు పాటించడం లేదంటూ



సామాన్య ప్రజలపై చాలానాల రూపంలో జరిమానాలు విధిస్తున్నారు.

**పార్కింగ్ లేక ఇక్కట్లు....**

పట్టణంలోని బస్టాండ్ నుంచి మార్కెట్‌కు వెళ్లే రోడ్డులో పెద్ద బజార్ నుండి విమల్ టాకీస్, గాంధీ చౌక్ వరకు రహదారి వెంట ప్రముఖ వ్యాపార సముదాయాలు కలిగి ఉన్నాయి. వ్యాపారస్తులకు వచ్చిన వస్తువులను భారీ వాహనాలను రోడ్డుపైన నిలిపి దుకాణంలోకి దిగుమతి చేసుకుంటున్నారు. ఈ సము దాయాలకు సరైన పార్కింగ్ స్థలాలు లేకపో వడంతోనే రోడ్డుపైనే వినియోగదారులు వాహనాలు నిలుపుతున్నారు. దుకాణదారులు సైతం వస్తువులను రోడ్డుకు ఆనుకొని మున్సిపల్‌కు సెట్ బ్యాక్ విడిచిన స్థలంలోనే విక్రయించే వస్తువులను ఉంచడంతో ఈ రోడ్డు వెంట వెళ్లాలంటేనే స్థానికులు భయపడుతున్నారు. దీనికి తోడు కార్లు, ఆటోలు, ట్రాలీలు వెళ్లలేని పరిస్థితి. వాహనాల నిలుపుదలపై వ్యాపారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పార్కింగ్ స్థలాలపై నిబంధనలు పాటిస్తూ వ్యాపార సముదాయాలు కొనసాగేలా మున్సిపల్, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**- ఎస్.రాజు, ట్రాఫిక్ ఎస్ఐ, సిరిసిల్ల**

పట్టణంలో ప్రధాన రహదారులలో పండుగ సందర్భంగా ఏర్పడ్డ ట్రాఫిక్ తప్ప సాధారణ మిగతా సమయాలలో ఎలాంటి ట్రాఫిక్ ఉండదన్నారు. వ్యాపారస్తులకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా చూడాలని చెప్పినాము అన్నారు. అయినా కూడా అలా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలను ఆదుకోవాలి

### - ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అద్యక్షులు యాదగిరి శేఖర్‌రావు అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్‌థెరిస్సా పాఠశాలలో ట్రస్మా మండల శాఖ అద్యక్షులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి అద్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గోని మాట్లాడుతూ కరోనా కాలంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు తీవ్ర ఆర్థిక సంక్షబాన్ని ఎదుర్కొన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యాక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి, కరీంనగర్ జిల్లా శాఖఅద్యక్షులు కోరం సంజీవరెడ్డి, జగిత్యాల జిల్లా అద్యక్షులు రవిప్రసాద్, పెద్దపల్లి జిల్లా అద్యక్షులు శేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, నాగోతు వినోద్‌కుమార్, కునమలల్ల దేవానంద్, తమ్మడి కనకరాజు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కడారి రవికుమార్, కుర్మచలం రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నీలువ ఉన్న ఇసుక పట్టివేత

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామ శివారులో ఉన్న మానేరు నది ప్రక్కన అక్రమంగాలో ఉన్న సుమారు 18 లారీల ఇసుక విలువలను కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ అనుపమరావు సీస్ చేసి ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ టిఎస్ ఎండిసికి అప్పగించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### - ఏడిఏ

వీణవంక, ప్రభాత వార్త:



ఎరువుల దుకాణాల యాజ మానులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసు కుంటా మని హుజురాబాద్ ఏడిఏ సునీత అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఎరువులు, పురుగుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, బిల్ రశీద్ పుస్తకాలను పరిశీలించారు. ఆమె వెంట వ్యవసాయాధికారి గణేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నచెట్టు, సింహా వాహనంపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



దసరా నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని శ్రీవేంక టేశ్వరాలయంలో శ్రీవారు పొన్నచెట్టు వాహ నంపై, శ్రీఅష్టలక్ష్మీ ఆల యంలో సింహా వాహ నంపై ఊరే గించారు. ఈ సంద ర్భంగా శ్రీవేంకటే శ్వరాల యంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు స్వామివారికి మంగళహరతులతో ఘన స్వాగతం పలుకగా, స్వామివారిని పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ అర్చకులు మధుసూదనాచారి, ఇందుర్తి లక్ష్మీనర్సిహాచారి, నిర్వాహకులు బూర్గు రామస్వామిగౌడ్, భూంరెడ్డి, మోహన్, గంగాధర్ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన జర్నలిస్ట్ విజయ్ పాటిల్ తండ్రి ఇటీవల, మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన మారంపల్లి సాయ మ్మలు ఇటీవల మృతి చెందారు. కాగా వారి కుటుం బాలను టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు రాజం, శశిందర్‌రెడ్డి, నయీం, అంజిరెడ్డి, శంకర్, అంజయ్య, లక్ష్మణ్, రాములు తదితరులున్నారు.

## బస్టాండ్ ఆవరణలో బతుకమ్మ సంబరాలు

కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:



కరీంనగర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బస్టాండు ఆవరణలో కరీంనగర్ 1,2 డిపోల ఆద్వర్యంలో మహిళా ఉద్యోగులు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. దాదాపు 100 మందికి పైగా ఆర్టీసీ మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమంలో కరీంనగర్ 1 డిపో మేనేజర్ భూపతిరెడ్డి, కరీంనగర్ 2 డిపో మేనేజర్ మల్లయ్య, కరీంనగర్ 1 డిపో అసిస్టెంట్ మేనేజర్లు విజయమాధురి, స్రవంతి, కార్గో ఇంచార్జి కమల, బస్టాండ్ ఇంచార్జి నాగమణిల ఆద్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఆద్వర్యంలో అన్నదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆద్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ రేకులపల్లి శశాంక జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జెండా చౌరస్తా కూడలిలో 200 మందికి అన్నదానం చేశారు. మీల్స్ ఆన్ వీల్స్ వెహికిల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు లయన్ రేకులపల్లి శశాంక తెలిపారు. ఈ సంధర్భంగా క్లబ్ సెక్రటరీ లయన్ సాదుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేదకు కుట్టుమిషన్ బహుకరించినట్లు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, క్లబ్ సెక్రటరీ వేల్పుల రమేష్, ఉపాధ్యక్షులు మట్ట రాంరెడ్డి, సీనియర్ సభ్యులు దక్షిణామూర్తి, రాజ్‌కుమార్ అగర్వాల్, రాజగోపాల్, అజీజ్, కావేటి సురేష్, అయాజ్, మూర్తి, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్, రాంకిషన్ తదితరులున్నారు.

## ఆర్టీసీ పథకాలపై కళాజాత ప్రదర్శన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో స్థానిక పలు చౌరస్తాలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశానుసారం ఆర్టీసీ ఎండి సజ్జనార్ అమలు చేస్తున్న ఆర్టీసీ పథకాలు, రాయితీలపై కళాజాత ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డీయం ప్రసున్న లక్ష్మీ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, ఆర్టీసీలో ప్రయాణం సురక్షిత, శుభప్రదమన్నారు. అనంతరం కళాకారులు చేపట్టిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరెండెంట్ జిపి.సింగ్, ఫోర్‌మేన్ తిరుపతి, ఎగ్జిక్యూటివ్ రమేష్, కళాకారుల అధినేత సాంబయ్య, కళాకారులు పాల్గొన్నారు.

## క్లీన్ ఇండియా క్యాంపెయిన్

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని పశువైద్య కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా క్యాంపెయిన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి.మాదవ్‌రావు మాట్లాడుతూ స్వచ్ఛ భారతం లక్ష్యంగా పనిచేయాలని, పరిసరాల పరిశుభ్రతలో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుంటూ పర్యావరణ పద్దతులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణప్రసాద్, అసిసె ంట్ ప్రొపెసర్ సురేష్, ప్రియాంక రాజవర్ధన్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### మృతిచెందిన కార్మికులకు 10 లక్షల బీమా ఇవ్వాలి

### వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తెం శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో ముదిరాజులకు తోడ్పాటునందించడంలో భాగంగా ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి పెద్దపల్లి మండల అధ్యక్షుడు సబ్బు సతీష్ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. . మత్స్య కార్మికులకు సబ్సిడీ రుణాలను మంజూరు చేసి నిరుద్యోగ యువతకు చేయూతనందించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ముదిరాజ్‌లకు మత్స్య కార్మికుల సభ్యత్వాన్ని ఇవ్వాలన్నారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన మత్స్య కార్మికులకు రూ.10 లక్షల బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యక్షుడిగా కలవేన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కారుపాలక రమేష్, కార్యదర్శులుగా కీసర శంకర్, కలవేన శ్రీనివాస్, మండల డైరెక్టర్ యజ్ఞం సతీష్, మండల యూత్ కార్యదర్శి జయప్రకాశ్ నారాయణలకు నియామక పత్రాలను అందజేశారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మంథని రఘును సత్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి మహిళా అధ్యక్షురాలు పోలుదాసరి రజిత, జిల్లా గౌరవ సలహాదారు కలవేన రాజేశం, ఎలిగేడు అధ్యక్షుడు ఉస్తెం లచ్చన్న, ఉప్పరపల్లె మాజీ సర్పంచ్ పెర్క స్వామి, కమాన్‌పూర్, అధ్యక్షుడు నీర్ల స్వామి తదితరులున్నారు.




## ఆర్ఎంపి పిఎంపిలకు ఉపాధి చూపించాలి

### -గ్రామీణ ప్రాంతంలో ఆర్ఎంపిలు ప్రధానాభూమిక

ప్రభాతవార్త,గంగాధర



గ్రామీణా ప్రాంతంలో ఆర్ఎంపి, పిఎంపి వైధ్యుల సేవలు మరువలేనివని వారందరికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని గంగాధర మండల ఆర్ఎంపి,పిఎంపిల మాజీ ప్రధానాకార్యదర్శి మంద వేణుగోపాల్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ వైద్యఆరోగ్యశాఖ ఆద్వర్యంలో తనీఖీలు చేసి ఆంక్షలు విధించడం సరియైనది కాదని అన్నారు. గ్రామీణా ప్రాంతంలో పేదవారికి వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక స్థోమతలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు వైద్యం చేసి ఆదుకునంటున్న ఘనత ఆర్ఎంపి.పిఎంపిలదేనని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో బాగంగా ఆర్ఎంపిలకు,పిఎంపిలకు కనీస వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిచో గ్రామీణా పేదప్రజల బాగస్వామ్యంతో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతుతామని అన్నారు.

## ముంపు గ్రామల సమస్యల పరిష్కరంకు ప్రభుత్వం కృషి

### నాస్కాబ్ చైర్మన్ కొండురి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



మిడ్ మానేరు నిర్మాణంలో ముంపు గురి అయిన చీరవంచ గ్రామంలోని ముంపు బాదితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ తెలిపారు. శనివారం అర్‌డివో కార్యలయంలో చీర్లవంచ గ్రామం ముంపు బాధితులకు నష్టపరిహరం చెక్కులను చైర్మన్ కొండురి రవీందర్ అన్నారు.ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ కొండురి మాట్లాడుతూ ప్రభుత్వం నష్ట పరిహారం మిగిలిన వారికి త్వరలనే సమస్యలన పరిష్కరం చేస్తుందని తెలిపారు. చీర్లవంచ గ్రామ ప్రజల త్యాగం వెలకట్ట లేదని అన్నారు.103 ఇండ్ల సమస్యలు మంత్రి కేటిఆర్ సిఎం కేసిఆర్ తెలుపుగా వారి సమస్యల పరిష్కరం కోసం 17 కోట్ల రుపాయలు మంజురు చేయడం జరిగిందన్నారు. అనంతరం ముంపు గ్రామల ప్రజలు కేసిఆర్,కేటిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అర్‌డివో శ్రీనివాస్ రావు,తంగళపల్లి ఎంపిపి పడిగేల మానస,టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కేటిఆర్ చిత్రపటాలకు పాలభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



గిరిజనులకు రిజర్వేషన్ కల్పించినందుకు కేసిఆర్ కేటిఆర్ చిత్రపటాలకు శనివారం అంబేద్కర్ చౌరస్తాలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పాలభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ గిరిజన అదివాసి సమాజానికి ఇచ్చిన మాట మేరకు ఎస్టి రిజర్వేషన్లు అరు శాతం నుండి 10 శాతం పెంచుతూ చార్మిత్మక నిర్ణయం తీసుకున్న కేసిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి భారిగా నిధులు కేటాయించదన్నారు.గిరిజనుల అర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యంతో గిరిజన బందు అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,వీర్నపల్లి జడ్పిటిసి కళావతి, సురేష్ నాయక్,రాజు నాయక్, శర్మన్ నాయక్,తిరుపతి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# కుటుంబ పాలన అంతం కావాలి

**- అప్పుడే ప్రజాస్వామ్యానికి మనుగడ**
**-డియస్‌పి రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్**

*చందుర్తి, ప్రభాతవార్త :*
కుటుంబ పాలన అంతం కావాలని అప్పుడే ప్రజాస్వామ్యానికి మనుగడ లభిస్తుందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్నది కుటుంబ పాలనేనని డిఎస్‌పి(దళితశక్తి ప్రోగ్రాం) రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట, తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లి, నర్సింగాపూర్, మూడపల్లి గ్రామాల్లో కొనసాగిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రలో భాగంగా జెండా దిమ్మెలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఓటు రేటు ఎక్కువ పలికిన ప్రాంతం హుజురాబాద్ అయితే దాన్ని మించి మునుగోడు ఉప ఎన్నికలో ఓటు రేటు



ఉండబోతుందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీలకు ఓటు ఊరకనే రాలేదని అంబేద్కర్ అగ్రవర్ణాలతో యుద్ధం చేసి ఓటు సాధించారన్నారు. ఓటును అమ్ముకుంటే కన్నబిడ్డలను అంబేద్కర్‌ను నడిబజార్‌లో అమ్ముకున్నట్లే అన్నారు. ఈ దేశంలో రాష్ట్రంలో జరిగిన అనేక అగ్రకులాల రాజ్యం కోసం జరిగిన ఉద్యమాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఎక్కువగా బలైపోయారని గుర్తు చేశారు. ఏ ఒక్క అగ్రకులం వారు పేదల రాజ్యం కోసం కనీసం సంఘీభావం చెప ్పలేదన్నారు. వందకు 10 శాతం లేని రెడ్డి వెలమ దొరలు తెలంగాణాను ఏలుతున్నారని విమర్శించారు. అందుకే మూడు కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజల రాజ్యం కోసమే 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేపట్టినట్లుగా పేర్కొన్నారు. విప్లవం మార్పు అంటే ఒక దొరను దింపి మరో దొరను ఎక్కించడం కాదు దొరలందరిని దింపి బీసీ ఎస్సీ ఎస్టీల సారా డబ్బులు 40వేల కోట్లతో ఈ ప్రభుత్వాలు నడుస్తునా ్నయన్నారు. ఇందుకు కారణం మనం స్వరాజ్యంలో లేక అగ్రవర్ణ రెడ్డి వెలమ రాజ్యంలో ఉండడమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు భీమ్ కీర్తన, భీమ్ ప్రకాష్, మండల అధ్యక్షులు సతీష్, దుమ్ము ఆనంద్, వొద్యారపు వేణుకుమార్, కట్కూరి రాజు, ఏసుదాసు, బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ సంఘీభావం ప్రకటించారు.

## తెలంగాణ ప్రభుత్వం వృద్ధుల సంక్షేమానికి కృషి

**రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో వృద్ధాశ్రమాలు నడుస్తున్నాయి**
**జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్,జిల్లా అదనపు కలెక్టర్స్ బిఎస్ లత,అరుణశ్రీ.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వృద్దుల సంక్షేమానికి, భద్రతకు, వారు గౌరవంగా జీవించేందుకు అవసరమైన సహాయం అందిస్తుంది అని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో వృద్దులకు నేనున్నానంటూ ఇంటికి పెద్దకొడకు వలే ఆదుకుంటూ ఆసరాగా నిలుస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఆసరా పెన్షన్ ద్వారా వృద్దులకు నెలకు 2016 రూపాయలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రమే అని అన్నారు. వయోవృద్దుల సహాయార్థం 14567 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,డిద్యాఓ నరేష్, జిల్లాల సంక్షేమ అధికారులు, సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపంలో కుంకుమ పూజలు

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని ద్వికోటి లింగాల శివాలయంలో శనివారం రోజున దుర్గాదేవి మండపంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో మహిళల చేత కుంకుమ పూజలు నిర్వహించారు.అమ్మవారిని పత్రికలంకారంగా కమలాలతో అలంకరించారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో దసత్తి పూర్ణచందర్,తాడేపల్లి లింగన్న,గంజి జగన్,పెద్దనేని రాగన్న,బొడ్డు రవి,కమిటి సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జయదుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ విద్యా నగర్‌లోని జయదుర్గా అమ్మ వారిని దర్శించ ుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్. వెంట కౌన్సిలర్స్ బొడ్ల జగదీష్,అల్లే గంగసాగర్, సిరికొండ పద్మ,బద్దం లత, అడ్వాల జ్యోతి, నాయకులు బద్దం జగన్, వొద్ది రాం మోహన్, సిరికొండ సింగరావ్ తదితరులు పాల్గొన్నారు.

## వసంతోత్సవం అలంకరణతో కాత్యాయిని రూపంలో కనక దుర్గా అమ్మవారు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



కనక దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొన సాగుతున్నాయి.ఇందులో భాగంగా ఆరవ రోజు శనివారం కనక దుర్గా అమ్మవారు కాత్యాయిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం నవ దుర్గాలకు నిత్యకలశ పూజ,మన్యుపాశ్యత్ శ్రీ అంజనేయ స్వామికి మకరందంతో అభిషేకం నక్షత్రహారతి,మహిళలు,భవాని దీక్ష స్వాములతో,భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది.అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు.సాయంత్రం అమ్మవారిని అనేక రకాల పండ్లతో అలంకరణతో అమ్మవారు పాలాభిషేకం వసంతోత్సరం ఘనంగా నిర్వహించారు.పూజ,సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది.ఆదివారం అమ్మవారికి మాహా భోనంతో కూడిన బోనాల పండుగ నిర్వహించున్నట్లు కనక దుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

## దుర్గా దేవిని దర్శించుకుంటున్న ట్రినిటీ సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోని ఓదెల, మడక, కనగర్తి, పోత్కపల్లి, కొమిర గ్రామాల్లో శరన్నవరోత్రోత్సవాలు పురస్కరించుకుని శ్రీ దుర్గా మాతను శనివారం ట్రినిటీ సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి అమ్మవారిని దర్శించకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఓదెలలో వినాయక మండపం వద్ద దుర్గాదేవి దర్శనానికి వచ్చిన విద్యాసంస్థల చైర్మన్ ప్రశాంత్ రెడ్డిని ఉత్సవ కమిటి సభ్యులు ఆహ్వానించి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, టిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సతీష్ గౌడ్, ఎంపిటిసిలు బోడకుంట లక్ష్మి, చిన్న స్వామి, ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి, ఆరెల్లి సరోజన, మొండయ్య, శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయ డైరెక్టర్లు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, ఉప సర్పంచ్ తీర్థాల పోలోజు రమేష్, బుద్ధి కుమార్,మల్లయ్య, రాచర్ల కుమార్, మార్క రవి, నూతి శంకర్, మణికంఠ, తిరుపతి రెడ్డి, గోపతి మల్లయ్య, విక్రమ్ గౌడ్, వెన్నం రవీందర్, కాశిపాక వాసు, సోమ శ్రీకాంత్, చొప్పరి అన్వేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*



కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్, ఖాజీపూర్ గ్రామాలలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకుంటారని కొత్తపల్లి ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ... పూర్వ కాలం నుండి వస్తున్న ఆచారం ప్రకారం ఆసిఫ్ నగర్, కాజీపూర్ గ్రామాలలో 7 రోజులకే సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకుంటారని, ఈ గ్రామాలలోని ఆడపడుచులకు పుట్టినింట్లో మెట్టినింట్లో రెండుసార్లు సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకునే అవకాశం వస్తుందని ఇది మా ఆడపడుచుల అదృష్టంగా భావిస్తున్నామని, ఈ గ్రామాలలోని పిల్లలు, పెద్దలు ఆడపడుచులు ఇటు పుట్టింటి వారితో అటు మెట్టినింటి వారితో కలిసి పండుగ జరుపుకుంటారని ఇదిమాకు దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నామని ఎంపిపి తెలిపారు.

## బతుకమ్మ సంబరాలు కార్యక్రమంలో హాజరై బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
జగిత్యాల పట్టణ పద్మనాయక కళ్యాణ మంటపంలో ఆర్కె,ఎన్ఎస్వీ,వైష్ణవి డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల



కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాజరై బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్ర ప్రసాద్,విద్యాసంస్థలు కరస్పాండెంట్ రామకృష్ణ,క్యాంప్ రామాలయ చైర్మన్ బ్రహ్మాండ బెరి నరేష్,విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 60 సార్లు రక్తదానం చేసిన ప్రాణదాత

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*
నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ దినోత్సవం సంధర్భంగా శనివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ నిర్వహించిన రక్తదాన శిబిరంలో సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి రక్తదానం చేశారు. దీనితో ఇప్పటి వరకు స్వచ్ఛంధంగా 60 సార్లు రక్తదానం చేసి, అత్యవసర ప్రాణాపాయ పరిస్థితుల్లో రోగులకు అవసరమైన రక్తదానం దాతలను ప్రోత్సహించి, ఎంతో మంది ప్రాణదాతగా ఆపద్బాంధవుడిగా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి కీర్తి ఘటించారు. ఊట్కూరి రాధాకృష్ణరెడ్డిని రెడ్ క్రాస్ సొసైటి కరీంనగర్ జిల్లా చైర్మన్ పి.కేశవరెడ్డితో పాటు పలువురు అభినందించారు. కార్యక్రమంలో కొత్త జైపాల్‌రెడ్డి మిత్రమండలి సభ్యులు కె.జీవన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నాగరాజు, నటరాజు, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

## దుర్గామాత మంటపం వద్ద మహాఅన్నదాన కార్యక్రమం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని మల్లన్నపల్లి గ్రామంలో హనుమాన్ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన మంటపం వద్ద శనివారం దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తోమ్మిది రోజుల పాటు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో ఆరాధించి తమ గ్రామంలోని ప్రజలను అనుక్షణం కాపాడుతూ, పచ్చని పైరులతో పాడి పంటలతో శోభిల్లేలా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు గంధం రవీందర్, ఎడ్ల తిరుపతి, బుద్దార్తి ప్రశాంత్,వేముల ప్రవీణ్,పసునూటి అన్వేష్, శ్రీకాంత్, రమేష్,తోట రాజు, గణేష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

### -అంబేద్కర్ సంఘం పట్టణ అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్

చొప్పదండి ప్రబాతవార్త:



నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డా. బి.ఆర్. అంబేద్కర్ పేరును పెట్టాలని అంబేద్కర్ సంఘం పట్టణ అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందని అన్నారు. దళిత సామాజిక వర్గాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు సమన్వయం చేసిన మహానుబావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. దళిత జాతిలో పుట్టి ప్రపంచం గర్వించదగిన రీతిలో కీర్తిని గడించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పెరు పేట్టాలని అన్నారు. ఆయన సేవలను గుర్తించి పేరు పెట్టాలని లేకుంటే దళిత సంఘాల ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## శ్రీచైతన్య కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

చొప్పదండి ప్రబాతవార్త:



పట్టణంలోని శ్రీచైతన్య కళాశాలల ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా కళాశాల కరస్పాండెంట్ అమరిశెట్టి రత్నాకర్ రెడ్డి హజరై మాట్లాడుతూ రంగు రంగుల పూలతో త్రికోణ ఆకారంలో బతుకమ్మను పేర్చి అలంకరించి స్త్రీలు యువతులు అందమైన వస్త్రాలు ధరించి తెలంగాణ చరిత్రను వీరుల గాథలను పాటల రూపంలో పాడి తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టె పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్ అంతగాని అనిల్‌కుమార్, వెంగళహరి ప్రసాద్, అద్యాపక బృందం స్వప్న, అనూష, మౌనిక, కళ్యాణి, అనిత రమేష్, జగన్, రాజేశం, ఆంజనేయులు, చారి, విద్యార్థులు పాల్గోన్నారు.

## రేకొండ శ్రీగణేష్ యూత్ ఆధ్వర్యంలో 700 మందికి అన్నదానం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామ శ్రీగణేష్ యూత్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహం వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అయిదవ రోజును పురస్కరించుకొని శుక్రవారం రోజున సాయంత్రం సమయంలో సెన్సేషనల్ బేకరీ చిగురుమామిడి వారి ఆధ్వర్యంలో దాదాపు 700మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పార్టీ నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జన్నపరెడ్డి సురేందర్‌రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అభిషేకర్‌రెడ్డి, అరుణ్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ కుటుంబానికి పలువురు నాయకుల పరామర్శ

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల జడ్పీటీసీ గీకురు రవీందర్ కుటుంబాన్ని శనివారం రోజున పలువురు నాయకులు పరామర్శించారు. గత పది రోజుల కిందట జడ్పీటీసీ సతీమణి గీకురు కావ్య మరణించిన విషయం తెలిసిందే. కావ్య మరణానికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని, ప్రగాఢ సంతాపాన్ని తెలిపి, ఫోటోకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పరామర్శించిన వారిలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, టూరిజం మాజీ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కెంసారం తిరుపతి, గుంజపడుగు హరిప్రసాద్, కొత్తకొండ శ్రావణ్, ఐకేపీ సీసీలు దెంచనోజు సత్యనారాయణ, గంప సంపత్, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బెజ్జెంకి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో వేములవాడ మున్సిపాలిటీకి జాతీయ స్థాయి అవార్డు

### - కేంద్ర మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త :



స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా వేములవాడ మున్సిపాలిటీకి జాతీయ స్థాయి అవార్డు లభించింది. ఈ మేరకు స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్స్ కేంద్ర మంత్రి కౌశల్ కిషోర్ చేతుల మీదుగా ప్రశంసను వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ శ్యాంసుందర్‌రావులు అందుకున్నారు. ఇట్టి పురస్కారం రావడానికి సహకరించిన వేములవాడ పట్టణ ప్రజలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటిఆర్, డైరెక్టర్ ఆఫన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు-ఘనంగా బోనాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :





జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో దుర్గాదేవి శరన్నవ రాత్రోత్స వాలలో భాగంగా దుర్గా మాత ఆలయ ప్రాంగణంలో అమ్మ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం దీక్షాపరులు అధ్యక్షుడు రాఘవరెడ్డి,విగ్రహదాత సింగిరెడ్డి జమున- లక్ష్మారెడ్డి,భక్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అమ్మవారి దయతో అన్ని అరిష్టాలు తొలిగించాలని రాఘవ పట్నం గ్రామంలోని ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని అన్ని వర్గాల వారికి మేలు చేకూరేలా చూడాలని,ఎలాంటి అరిష్టాలు కలగొద్దని మనస్పూర్తిగా అమ్మవారిని ప్రార్థిస్తూ భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించుకున్నారు.సాయంత్రం గ్రామంలోని మహిళలు బోనాలను ప్రదర్శనగా దుర్గామాత ఆలయం వద్దకు చేరుకొని నైవేధ్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలను రంగురంగుల తో పేర్చి ఆటపాటల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.అంజనేయరావు, అధ్యాపకులు కరుణ, నజీమ, లలిత, మంజుల, సుధ, శైలజ, తిరుమల, శరత్, శ్రీధర్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండపల్కలలో రైతులకు అవగాహన సదస్సు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలోని కొండపల్కల రైతు వేదికలో తడి,పొడి వ్యవసాయ వరి సాగు పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కడారి ప్రభాకర్, శ్రావణ్, స్వప్న, కొండల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని శ్రీనివాస్‌నగర్, రాఘవాపూర్ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ప్రతి ఇంట మహిలలు రంగురంగుల పూలతో బతుకమమలను పేర్చి డప్పు చప్పుల్లతో ర్యాలీగా గ్రామాలలోని దేవాలయ ఆవరణకు తరలి వెల్లి బతుకమ్మ ఆటపాటలు కోలాటాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బోట్ల కిషన్, కొట్టే నీలమ్మ, ఎంపీటీసీ రామాంజనేయ, ఉప సర్పంచ్ మహేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ద్వారా ఆడబిడ్డల ముఖంలో ఆనందం

**సంక్షేమ పథకాలతోనే గ్రామాల అభివృద్ధి**

**నూతన గ్రామ పంచాయితీని ప్రారంభించిన**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త**

జగిత్యాల రూరల్ మండల (అంతర్గాం) ఒడ్డెర కాలనీలో ఆర్జీఎస్‌ఏ నిధులు 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం నూతనంగా మంజూరైన పింఛన్ కార్డులను, బతుకమ్మ చీరలను, కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే, జెడ్పి చైర్‌పర్సన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ పక్షాన మొదటగా 2014 ఎన్నికల్లో నిలిచిన నాడు అండగా ఉండి, అన్ని గ్రామాల్లో నిస్వార్థంగా ప్రచారం చేసి, నాకు మద్దతుగా నిలిచిన అంతర్గాం, ఒడ్డెర కాలనీ ప్రజలు అని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. ఒడ్డెర కాలనీ అంటే గుర్తుకు వచ్చేది నీటి కటకట అని గతంలో తానే 7 బోర్ల వరకు వేస్తే అన్ని విఫలం అయ్యాయని, ఆడబిడ్డల బాధ తనకు తెలుసని అన్నారు. మిషన్ భగీరథ లాంటి గొప్ప కార్యక్రమం ద్వారా నేడు ప్రతి ఆడబిడ్డకు తాగునీళ్ల సమస్య పరిష్కారం అయిందని అన్నారు. కానీ కొందరు ప్రతిపక్ష నాయకులు భగీరథ దండగ అని కమీషన్ కోసమే పథకం అని విమర్శించడం బాధాకరం అని, ఒకసారి ఒడ్డెర కాలనీ ఆడబిడ్డలకు నీటి సమస్య తెలుకోవాలని, వారి ముఖాలలో ఆనందం కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలలో 700 రూపాయల పెన్షన్ మాత్రమే ఇస్తుందని, టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం తెలంగాణలో 2000రూపాయలు ఇస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామాల్లో వచ్చదనం, వైకుంఠదామం, ట్యాంకర్, డంపింగ్ యార్డ్, పార్కు ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. జెడ్పిచైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత చిన్నచిన్న తాండాలను సైతం గ్రామ పంచాయితీలుగా మార్చి అధికారం వారి గ్రామాన్ని వారే పాలించాలని సరికొత్త ఆలోచన చేసిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. రైతుబంధు, రైతుబీమా ద్వారా



రైతులకు కొండంత ఆసరా అని అన్నారు. చిన్న గ్రామానికి 70 కి పైగా పెన్షన్‌లు రావడం తెలంగాణ ప్రభుత్వంలో మాత్రమే సాధ్యమని అన్నారు. ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్ర ప్రసాద్, ఎఎంసి చైర్మన్ నక్కల రాధ, సర్పంచులు కంచెపు రాజమణిగంగధర్, బోనగిరి నారాయణ, ఎంపిటిసి బూపెల్లి శ్రీనివాస్, ఉపసర్పంచులు కుంచెపు నాగవ్వలక్ష్మణ్, రైతుబంధు మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, సర్పంచుల ఫోరంఅధ్యక్షుడు చెరుకు జాన్, ఎంపిడివో రాజేశ్వరి, ఎమ్మార్వో నవీన్, ఎంపివో రవిబాబు, ఎస్ఐ అనిల్, డిఈ మిలింద్, ఎఈ రాజమల్లయ్య, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ3లో 87శాతం బొగ్గు ఉత్పత్తి

**రామగిరి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా సెప్టెంబర్ నెలలో 87 శాతం, ఏఎల్‌పిలో 83 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినటు ఏపిఎ జనరల్ మేనేజర్, (ఆర్జీ3 ఇంచార్జీ) ఎన్‌వికె. శ్రీనివాస్‌లు శనివారం ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 జనరల్ మేనేజర్ కార్యలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ నెలలో ఆర్జీ3 ఏరియాలో 3.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 3.32 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 87 శాతం నమోదైనదని, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు నుంచి 1.77 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 1.47 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 83 శాతం నమోదైనదని పేర్కొన్నారు. అదే విధంగా ఓబి తొలగింపుల్లో 32.5 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 28.32 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 87 శాతం నమోదైదన్నారు. అలాగే ఓసిపి1 సిహెచ్‌పి నుంచి 4.48 లక్షల టన్నులు బొగ్గు రవానా జరిగిందన్నారు. వర్షాలతో అనుకున్న లక్ష్యాలను సాధించదడంఉ కార్మికులు కృషి అభినందనీయమని అన్నారు. అదే విధంగా మిగిలిన లక్ష్యాన్ని వచ్చే రోజుల్లో కలిసి కట్టుగా సాధించుకోవడంకు కృషి చేయ్యాలన్నారు. అదే విధంగా రేపు సాయంత్రం రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాగణంలో సద్దులబతుకమ్మ ఉత్సావాల్లో ప్రతిఒక్కరు పాల్గొనాలని కోరారు.

## రక్షణతో లక్ష్యాలను సాధించాలి



**రామగిరి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆయా ఏరియాలకు నిర్దేశించిన లక్ష్యాలను రక్షణలతో సాధించాలని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ సావాల్గే చంద్రశేఖర్ అన్నారు. శనివారం సింగరేణి సంస్థ నుంచి డైరెక్టర్ సావాల్గే చంద్రశేఖర్ అన్ని ఏరియాల జీయంలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంను నిర్వహించారు. కాగా ఈ సమావేశంలో రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఏఎల్‌పి ఏరియా జనరల్ మేనేజర్ (ఆర్జీ3 ఇంచార్జీ జీయం) ఎన్‌వికె.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆర్జీ3 ఏరియాకు సంబంధించిన వివరాలను సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ సావాల్గే చంద్రశేఖర్‌కు వివరించారు. అనతరం డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏరియాకు కేటాయించిన లక్ష్యాలను గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో చేరుకొలేక పోయామని అన్నారు.ప్రస్తుతం వర్షాలు తగ్గు ముఖం పట్టాయని అన్నారు. ఇంకా ఆర్థిక సంవత్సరం ముగియడంకు ఆరునెలల కాలం మాత్రమే ఉన్నదని ఈ క్రమంలో ఆయా ఏరియాలోని కార్మికులు అధికారులు కలిసి కట్టుగా రక్షణతో పని చేస్తూ ఓబి తొలగింపు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకునే విధంగా కృషి చేస్తూ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆర్జీ2 ఏరియా నుంచి జీయంతో పాటు ఓసిపి1 పిఓ ఎన్.రాధాకృష్ణ, ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఐఈడి డిజియం చంద్రశేఖర్, తదితరులున్నారు.

## దుర్గమాతను దర్శించుకున్న బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోట్ల తిరుపతియాదవ్



**రామగిరి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఆవరణలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాతను మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఆవరణలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాతను ఏర్పాటు చేయగా శనివారం అమ్మవారికి బోనంను గని కార్మికుల, అధికారుల ఆధ్వర్యంలో సమర్పించారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ ప్రత్యేక పూజలను నిర్వహించి గని కార్మికులను చల్లాగా చూడాలి కోరుకున్నారు. ఆయన వేంట నాగేపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల బాబు రావు, ఐఎన్‌టీయూసీ ఓసిపి2 ఫిట్ సెక్రటరీ ఊయ్యాల కుమార్ స్వామి గౌడ్, శ్రవణ్, హరికిషన్, తదితరులున్నారు.

## పంచాయితీ సిబ్బందికి దుస్తులు పంపిణీ



**రామగిరి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

పన్నూరు గ్రామ పంచాయితీ సిబ్బందికి గ్రామ సర్పంచ్ అల్లం పద్మ దసరా పండుగ సందర్భంగా సొంత ఖర్చులతో శనివారం నూతన దుస్తులను పంపిణీ చేశారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో దసరా పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయితీలో పని చేస్తున్న 16 మంది సిబ్బందికి సర్పంచ్ అల్లం పద్మ సొంత ఖర్చులతో గత మూడు సంవత్సరాలుగా ప్రతి దసరా పండుగకు అందిస్తున్నారు. ఈ క్రమంలో ఈ దసరా పండుగను పుర్కరించుకొని నాలుగో సంవత్సరం కూడా అందివ్వడం ఆనందకరమని సిబ్బంది సతోషం వ్యక్తం చేశారు.కార్యదర్శి పురెల్ల ఆకాశ్, ఇజ్జగిరి సారయ్య, అల్లం తిరుపతి, అభి, శంకర్, తదితరులున్నారు.

## ఘనంగా దుర్గామాతకు పూజలు



**రామగిరి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

రామగిరి మండలంలోని రత్నాపూర్, కల్వచర్ల గ్రామాల్లోని దుర్గామాత విగ్రహాల వద్ద ఎంపిపి దేవక్క సర్పంచులు పల్లె ప్రతిమ, గంట పద్మ ప్రజలు వేర్వురుగా ప్రజలను సుఖ సంతోషాలో చూడాలని కోరుతూ పూజలను శనివారం నిర్వహించారు. రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామా పరిధిలోని సెంటీనరీకాలనీ సీ2 క్వార్టర్స్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమలు పూజలను చేశారు, అదే విధంగా కల్వచర్లలోని ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద సర్పంచ్ గంట పద్మ ప్రత్యేక పూజలను చేశారు. ఈ వేర్వురు పూజల్లో నాయకులు, భక్తులు ఉన్నారు.

## ప్రపంచ వయోవృద్దుల ఓటర్ల దినోత్సవం



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

ప్రపంచ వయోవృద్దుల ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ నెం.207 హజారి మహెళ,పోలింగ్ బూత్ నెం.113 గోపాల్‌రావుపేటకు చెందిన 100 సంవత్సరాలు పైబడిన వృద్ధ ఓటర్లను, శనివారం వారి ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానం చేసి, ఎన్నికల సంఘం వారి లేఖ అందజేసిన జగిత్యాల అర్బన్ తహాశీల్దార్ ఎండి.ఆరిఫ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మన దేశ పద్ధతి ప్రపంచంలోనే శ్రేష్టంగా నిలిచిందని,ప్రతి ఎన్నికల్లో వృద్దులు,వికలాంగులు పాల్గొనడం వల్ల వీరు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అలాగే ఈసారి ఎన్నికల్లో వృద్ధ ఓటర్లకు 12-డి ఫారంని నింపి ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కూడా కలిగిస్తుందని, ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ తహశీల్దార్ ఆరిఫ్,డిటి వకీల్,ఆర్ఐ రాజేంద్రప్రసాద్,బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు

**బీర్‌పూర్, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలు 2012 సంవత్సరం నుండి వద్దిపర్తి లక్ష్మణా చారి అలియాస్ లాయర్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.లాయర్ స్వామి గత రెండు సంవత్సరాల క్రితం మరణించగా ఆయన స్థానంలో తమ్ముళ్లు సంతోష్,మధుచార్యులు ప్రతి ఏట ఘనంగా దుర్గాదేవి నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు..లాయర్ స్వామి లేకపోయినా ఆయన రీతిలోనే సంతోష్,మధుచార్యులు దుర్గాదేవిని ప్రతి ఏటా నిలుపుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ,నిమర్జనం రోజున దుర్గాదేవి విగ్రహంతోపాటు,లాయర్ స్వామి చిత్రపటాన్ని కూడా ఆయన అభిమానులు ఊరేగింపు చేస్తున్నారు.ఈ సంవత్సరం కూడా పార్టీలకు అతీతంగా అందరూ నాయకులు,గ్రామ ప్రజలు అమ్మవారి ఊరేగింపులో పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలకు పాత్రులు కావాలని,అలాగే లాయర్‌స్వామి ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ ప్రజలను తుంగూర్ ఉత్సవ కమిటి కోరారు.

# పేదింటి జీవితాల్లో వెలుగులు నింపేందుకే కళ్యాణలక్ష్మి

## - వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు

చందుర్తి, ప్రభాతవార్త : పేదింటి జీవితాల్లో వెలుగులు నింపేందుకే తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, సబ్బండ వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో 116 మంది లబ్ధిదారులకు శనివారం కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డ కట్నంగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించడంతో నిరుపేదల జీవితంలో వెలుగులు నిండుతున్నాయన్నారు. ఆడబిడ్డలు గల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ ఒక భరోసా ఏర్పడిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజారంజకమైన పాలన కొనసాగుతుందన్నారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దేశ ప్రజలందరూ గర్విస్తున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ సెస్ డైరెక్టర్ దప్పుల అశోక్, కోఆప్షన్ సభ్యులు కమలాకర్, తహసీల్దార్ మజీద్, డిప్యూటీ తహసీల్దార్ గోపాల్, ఎంపిడివో రవీందర్, సర్పంచులు మ్యాకల పర్శరాములు, చిలుక అంజి బాబు, లింగంపల్లి కరుణాకర్, సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, లింగంపల్లి సత్తయ్య, కమలాకర్‌రావు, దుమ్ము అంజయ్య, ఎంపీటీసీలు మ్యాకల గణేష్, దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, నాయకులు మరాఠి మల్లిక్, మల్యాల గంగనర్సయ్య, ఏనుగుల శ్రీనివాస్, లింగాల మల్లయ్య, పాల్గొన్నారు.



## చీర్లవంచ గ్రామంలో ఇండ్ల నష్టపరిహారం కింద 40 మందికి చెక్కుల పంపిణీ

### - కేసిఆర్, కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన గ్రామస్తులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త : సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయంలో చీర్లవంచ గ్రామంలో ఇల్లు నష్టపరిహారం కింద నలభై మందికి టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఇండ్ల నష్టపరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ చీర్లవంచ గ్రామం మధ్యమానేరు కోసం త్యాగం చేసిన గ్రామమని, వారి త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. గ్రామానికి చెందిన 103 మందికి ఇండ్ల నష్టపరిహారం అందలేదని మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి 17 కోట్ల రూపాయలను చీర్లవంచ గ్రామానికి మంజూరు చేయించారని తెలిపారు. గ్రామంలో ఇంకేమైనా సమస్యలు ఉన్నా మంత్రి కేటిఆర్ పరిష్కరిస్తారని తెలిపారు. స్థానిక సర్పంచ్ జక్కుల రవీందర్, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు మాట్లాడుతూ 103 ఇండ్ల పరిహారం బతుకమ్మ దసరా పండుగ ముందు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. దీనికోసం మంత్రి కేటిఆర్ ఎంతో కృషిచేశారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల ప్యాకేజీ కూడా త్వరలోనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సర్పంచ్ జక్కుల రవీందర్, ఎంపిటిసి నాలువాల రేణుక జలంధర్‌రెడ్డి, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, ఉపసర్పంచ్ కోగిలంచ బ్రహ్మం, మాజీ సర్పంచ్ మారం రాములు, సింగిల్విండో డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు కమలాకర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు కొండలరావు, పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రానికి చెందిన పులి గంగాధర్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.60 వేల చెక్కును శనివారం వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు బాధితుడు గంగాధర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థికసాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, శాసన సభ్యులు రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల శ్రీనివాస్‌రావు, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు సిరికొండ మల్లయ్య, కత్తి తిరుపతి, లింగాల మల్లయ్య, గంగాదర్, లక్కర్సు రాజేష్, రవి పాల్గొన్నారు.



## దుర్గామాతకు ఎమ్మెల్యే పూజలు

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. చందుర్తి మండల కేంద్రంలో లయన్స్ యూత్, మర్రిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మంటపం వద్ద ఎమ్మెల్యే రమేష్‌బాబు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా లయన్స్ యూత్ సభ్యులు ఎమ్మెల్యే రమేష్‌బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నాల శ్రీనివాసరావు, నాయకులు మ్యాకల ఎల్లయ్య, సిరికొండ శ్రీనివాస్, దప్పుల అశోక్, లింగాల మల్లయ్య, దారం బాల్‌రెడ్డి, సిరికొండ మల్లయ్య, మార్త గంగాధర్, డిష్ రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.



## దుర్గామాతను దర్శించుకున్న ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో శివాలయంలో నెలకొల్పిన దుర్గామాతను శనివారం వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌ను స్వామివారి కండువాతో సన్మానించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు సంతపూరి బాబు, కాంగ్రెస్ నాయకులు శంకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బాపురెడ్డి, శేఖర్, దారం హన్మంతరెడ్డి, నర్సయ్య, ఉన్నారు.



## చిరుతపులి కోసం సీసీ కెమెరాల ఏర్పాటు

### - బతుకమ్మ పువ్వు కోసం ప్రజలు అడవిలోకి ఒంటరిగా వెళ్లవద్దు

### - డివైఆర్‌వో అంజలి

ముస్తాబాద్, ప్రభాతవార్త : పశువులపై చిరుతపులి దాడిచేసి చంపిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ సంఘటనపై వార్త దినపత్రికలో రాసిన కథనానికి స్పందించిన అటవీశాఖ అధికారులు చిరుతపులి తిరిగే ప్రాంతాలను గుర్తించి గంభీరావుపేట



మండలం ముచ్చర్ల అటవీ ప్రాంతంలో రెండు సీసీ కెమెరాలు, చీకోడులో ఒకటి, చిప్పలపల్లిలో రెండు సీసీ కెమెరాలను చిరుతపులి తిరిగే అవకాశమున్న ప్రాంతాలలో మొత్తం 5 కెమెరాలను ఉన్నతాధికారుల సూచన మేరకు ఏర్పాటు చేశామని అటవీశాఖ అధికారి డివైఆర్‌వో అంజలి తెలిపారు. ఈ సందర్భంగా డివైఆర్‌వో మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతంలో పశువులను ఉంచవద్దని, రైతులు పొలాల వద్దకు ఒంటరిగా వెళ్లవద్దని, బతుకమ్మ పండుగ సందర్భంగా పువ్వుకోసం అడవిలో పలికి వెళ్లకపోవడమే మంచిదని ప్రజలకు సూచించారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అక్కరాజు శ్రీనివాస్‌కు సన్మానం

ముస్తాబాద్, ప్రభాతవార్త : మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన అక్కరాజు శ్రీనివాస్ రజక



సంఘం రాష్ట్ర నాయకుడిగా సేవలందిస్తూనే చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వం అధికారికంగా నియమించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ పోతుగల్ గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచం రామచంద్రం, ఈర్ల విద్యాధర్, కంచం బాబు, గీస శంకర్, తోట ధర్మేందర్, ఐలయ్య, రేపాక బాలనర్సయ్య, చీకోటి మహేష్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చోరీ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త : తంగళ్ళపల్లి మండలంలోని నేరెళ్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. పాఠశాల వంట గదిలోని బియ్యం, వంట సామాగ్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు వెల్లడించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నారు.





# తెలంగాణలో సాగుతున్న ఇసుక మాఫియాపై విచారణ జరపండి

**- ప్రధానమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఇనుముల**

మంథని - ప్రభాతవార్త

తెలంగాణలోని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోదావరి, మానేరు నదుల్లో సాగుతున్న ఇసుక అక్రమ మైనింగ్ కార్యకలాపాలపైన బినామి సంస్థల కనుసన్నల్లో నడుస్తున్న ఇసుక మాఫీయాలపైన పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ మంథని మాజీ ఉపసర్పంచ్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ శనివారం ప్రధానమంత్రి కార్యాలయంతో పాటు జాతీయ మానవహక్కుల కమీషన్‌కు ఈడీ కార్యాలయాల్లో ఫిర్యాదు చేశారు. దీనిలో భాగంగా న్యూడీల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఆయన స్వయంగా పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో అనేక



బినామీ పేర్లతో నడుస్తున్న సంస్థల ద్వార అక్రమ పద్ధతుల్లో పెట్టిన బ్లాక్ మనీ తో పాటు మనీ లాండరింగ్ ద్వార కోట్లాది రూపాయల విలువైన ఇసుక మాఫియా నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. కొంత తమంది అవినీతి అధికారుల అండదండలతో గోదావరి, మానేరు నదుల్లో చెక్‌డ్యాంల నిర్మాణంతో పాటు డిసిల్టేషన్ పేరుతో ఇసుక పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. వీటి మూలంగా మంథని నియోజక వర్గంలోని అనేక రోడ్లు ఆధ్వా నంగా తయారు కావటంతో అనేక ప్రమా దాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనితో పాటు పర్యా వరణ సమతుల్యత దెబ్బ తింటు న్నాయని అదేవిదంగా మంథని ప్రాంతానికి రావల్సిన సినరేజ్ నిధులు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వీటిపైన సమగ్ర విచారణ జరిపి మంథని నియోజకవర్గంలోని గోదావరి, మానేరునదుల్లో సాగుతున్న అక్రమ ఇసుక మాఫియా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మనీలాండరింగ్ పైన బ్లాక్ మనిపైన విచారణ జరిపించాలని ఐటీ, ఈడీ అధికారులకు కూడ ఆదారాలతో ఫిరా ్యదు చేయటం జరిగిందని ఆయన తెలిపారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను కోరుకుంటున్న దేశ ప్రజలు

**- తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం ప్లంబర్ యూనియన్ బాధ్యులు శనివారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో తెరాసా పార్టీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే అనేక మంది తెరాసా పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తానపర్తి గోపాల్ రావు, వంగ శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

**రామగుండంను సుందరంగా తీర్చిదిద్ధడమే లక్ష్యం...**

రామగుండంను సుందరంగా తీర్చిదిద్ధడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల చిహ్నాం, గాంధీ విగ్రహాలను ఎమ్మెల్యే పర్య వేక్షించారు. ఆయన వెంట డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కమీషనర్ బి.సుమన్ రావు, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, సాగంటి శంకర్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, నాయకులు అడ్డాల రామస్వామి, కలువల సంజీవ్ తదితరులున్నారు.



**అనారోగ్య బాధితులకు వరం సిఎంఆర్ఎఫ్...**

అనారోగ్య బాధితులకు ఓ వరం సిఎంఆర్ఎఫ్ అని ఎమ్మెల్యే చందర్ అన్నారు. అంతర్గాం మండలం ఆకెనపల్లికి చెందిన సముద్రాల అనూషకు 2లక్షల, స్థానిక కెసిఆర్ కాలనీకి చెందిన ఊరకొండ చైతన్యకు 2.50లక్షల ఎల్ఓసిలను ఆయన స్థానిక క్యాంప్ కార్యాలయంలో శనివారం అందజేశారు. కార్యక్ర మంలో నాయకులు సంతోష్ తదిత రులున్నారు. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలి విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే చందర్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ అంజయ్య, సీనియర్ పాత్రి కేయులు దయానంద్ గాంధీ తదితరులున్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి**

**-తొలిపొద్దు కార్యక్రమంలో ఐదు గ్రామాల్లో పర్యటన**

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తొందని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్, మక్తపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాల్లో శనివారం వేకువజామునే ఆయన పర్యటించారు. పాదయాత్రగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. గ్రామస్తులతో మాట్టాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇటీవల ఆయా గ్రామాల్లో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కపల్లి అనిల్ కు రూ.60వేలు, కొలకాని కనుకయ్యకు రూ.49,500, తునికి రమ్యకు రూ.35వేలు, సానగొండ ఆమనికి 30వేలు, బీనపల్లి అజయ్‌కు 21వేలు, నాంపల్లి మల్లేశ్వరికి రూ.20వేలు, ఉప్పులేటి మంగకు రూ.8వేల చెక్కులు అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, సర్పంచ్ మేడి అంజయ్య, ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్, వార్డు సభ్యులు నార్ల అశోక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాంపల్లి శంకర్, గోవిందరావు, రావుల మల్లేశం పాల్గొన్నారు.

# కొక్కిరాల మహేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :



కేడీసీసీడీ మాజీ డైరెక్టర్ దూళికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ కొక్కరాల మహేశ్వరరావు తండ్రి కొక్కిరాల కిషన్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, సర్పంచులు కావేరి మాడ కొండల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్, టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్నేని సుధాకర్‌రావు, మాజీ ఎంపీటీసీ మారం కొమురయ్యయాదవ్, తిరుపతి, మెండ రాజయ్య, గొడుగుల మహేందర్, మాజీ సర్పంచ్ పరశురాములుగౌడ్, శరత్‌రెడ్డి, చంద్రయ్య, ఐలయ్య, రమేష్ గౌడ్లు ఉన్నారు.

# ఆసరా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం పాలితం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పించన్ కార్డులను శనివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పంపిణీ చేశారు. పెద్దపల్లి మండలం పాలితం గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో 46 లక్షల కుటుంబాలకు ఆసరా పించన్లు అందజేస్తున్నారని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇంత భారీగా పించన్లు లేవని విమర్శించారు. అభివృద్ధిలో తెలంగాణను మేటిగా నిలిపిన ఘనత సీఎం కెసిఆర్‌కె దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి పెన్షన్ తప్పక ఇస్తామని, నమోదు చేసుకోని వారు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ దాసరి చంద్రారెడ్డి, రైతు బంధు మండలాధ్యక్షుడు అనంతరెడ్డి, అడ్వకేట్ రమణారెడ్డి, సర్పంచ్ పద్మ రవీందర్, ఎంపిటిసి లక్ష్మీరాజేశం, ఉపసర్పంచ్ లక్ష్మి కార్తీక్ సింగ్, సతీష్, బాపు, రవి, మహేష్, లక్ష్మణ్, సంపత్, దేవేందర్‌సింగ్, వెంకటేస్, నరేష్, నగేష్, చందు, చంద్రమొగిలి, అశోక్, తదితరులున్నారు.

# సీనియర్ ఓటర్లకు కలెక్టర్ సన్మానం

కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:



అత్యధిక సార్లు విభిన్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ ఓటర్లకు శనివారం కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం గడిచిన కాలంలో విభిన్న ఎన్నికల్లో ఓటు హక్కు విలువకు అసలైన అర్థాన్ని తెచ్చారని కొనియాడారు. 80 ఏళ్ల వయస్సు ఉన్న పెద్దవాళ్లకు, వికలాంగ ఓటర్లు ఎక్కువగా ఎన్నికల్లో పాల్గొనడం కోసం ఎన్నికల కమిషన్ అనేక సదుపాయాలను కల్పిస్తుందన్నారు. సీనియర్ ఓటర్ల స్ఫూర్తిని కొనసాగిస్తూ యువతకి, భారతదేశ ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్, ఆర్డీవో ఆనంద్ కుమార్, మెప్మా పిడి రవీందర్, తహసీల్దార్ సుధాకర్, నాయబ్ తహసీల్దార్ విశాలి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్‌ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన కృపకి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఒక లక్ష యాభైవేల రూపాయల ఎల్ఓసీ చెక్కును శనివారం(ఎస్ఐఎంఎస్ హాస్పిటల్) అందజేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎంపీపీ నూనెటి సంపత్, పిఏసీఎస్ డైరెక్టర్ మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని రూపంలో అమ్మవారు

ధర్మపురి, ప్రభాతవార్త :



దసరా నవరాత్రోత్స వాల్లో భాగంగా ధర్మపురి శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, అమ్మవారు కాత్యాయని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు కళశ స్థాపన పూజ, విశ్వక్సేన పూజ, సప్తశతి పారాయణం, చతుషష్టి పూజ, తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో బతుకమ్మ సంబరాలు

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా కళాశాల విద్యార్థినీలు, మహిళా అధ్యాపకులు అందమైన బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ పులి గంగయ్య, విద్యార్థినీ విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నవీన్‌రెడ్డి, ఆఫ్రిన్ నిషాత్, రాజిరెడ్డి, రాజు, సుమన్, గోపి, సునీత, కృష్ణ, ఆఫీస్ సిబ్బంది, సాయి ప్రసాద్, సతీష్, తిరుపతి, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని కరీంనగర్‌లోని మహాలక్ష్మి గార్డెన్‌లో వనిత మైత్రి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మాదిరిగా సంస్థ తరపున బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పువ్వులనే దేవతలుగా పూజించే సాంప్రదాయం తెలంగాణలో తప్ప ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి సంస్కృతి లేదన్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి చిన్నపిల్లలు పెద్దలతో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నామన్నారు.

## ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని రజక సంఘం భవనం నిర్మించాలని రజక సంఘం నాయకులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కోరారు. ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కలిసి ఈమేరకు విన్నవించారు. తమ విన్నపానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ తెలిపారు. ఆయన వెంట సంఘం నాయకులు ఉన్నారు.

## బీసీ స్టడీ సెంటర్‌ను వినియోగించుకోవాలి

### - డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి

ముస్తాబాద్, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలంలో ఇక్కడి ప్రాంత నిరుద్యోగ యువత కోచింగ్ సెంటర్ల పేరుతో ఖరునచల పాలు కావద్దని విద్యార్థుల చదువు తల్లిదండ్రులకు భారం కావద్దనే సదుద్దేశంతో మంత్రి కేటీఆర్ సహకారంతో గంభీరావుపేటలో బీసీ స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని స్టడీ సెంటర్‌ను సందర్శించిన డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి విద్యార్థులతో అన్నారు. చుట్టుపకనకల పరిసర ప్రాంత నిరుద్యోగ యువత, చుట్టూ ఉన్న మండలాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షల కోసం సన్నద్ధం అయ్యేవారు ఈ స్టడీ సెంటర్‌ను వినియోగించుకోవాలని ఇట్టి విషయంలో యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తగిన సలహాలు సూచనలు అందిస్తానని జెల్ల వెంకటస్వామి నిరుద్యోగ యువతకు తెలిపారు.

## ధర్మపురిలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలో ధర్మపురి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీని శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ ప్రారంభించారు. ధర్మపురికి చెందిన లశెట్టి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీలో 18 జట్లు పాల్గొంటుండగా, మూడు గ్రూపులుగా ఏర్పాటు చేశారు. టోర్నీ ప్రారంభం సందర్భంగా ఇరుజట్ల క్రీడాకారుల పరిచయ కార్యక్రమ అనంతరం చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ టాస్ వేసి టోర్నీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, టీఆర్ఎస్ నాయకుడు ఆకుల రాజేష్, సంగి శేఖర్, బండారి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## పలు కళాశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మాస్టో, పీఆర్ ప్రియం, శ్రీచైతన్య జూనియర్ కళాశాలలతో పాటూ రామకృష్ణ డిగ్రీ కళాశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థులు అందంగా బతుకమ్మలను ముస్తాబు చేసి ఆయా కళాశాలల ముందు ఏర్పాటు చేసి ఆనందంగా బతుకమ్మ ఆటలాడారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల నిర్వాహకులు ఆకుల రాజేష్, పోతని ప్రవీణ్, కొప్పుల శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



ఎస్ఎస్‌సీ 2002,2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమేళనం ఎల్ఎండీ పాఠశాలలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ బృందం అంజిరెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్, వేణుగోపాల్, రాంరెడ్డి, నసిరోద్దీన్, రమాదేవి, మధుసూదన్‌రెడ్డి, స్వామీ, రమాదేవి, మొదలగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాజరు అయ్యి కార్యక్రమును విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ పొరండ్ల రామక్రిష్టాకాలనీ, ఎల్ఎండీ కాలనీ మిత్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి చద్దర్ల పంపిణీ

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపాలిటీ సిబ్బందికి శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ చద్దర్లను పంపిణీ చేశారు. పట్టణంలోని వ్యాపారి కొమురవెల్లి ధనంజయ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొమురవెల్లి సాయి, నార్ల ప్రేమల లక్ష్మణ్‌ను అందించిన చద్దర్లను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంథని మున్సిపల్ సిబ్బంది నిర్వహించే విధులు చాలా కష్టంగా ఉంటాయని అయినను వారు ఇష్టంగా చేస్తున్నారని అలాంటి వారికి దాతలు సహకారం అందిస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శారద, కౌన్సిలర్లు వికె రవి, గ ద్రెపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపైన ఉన్న గుంతలను పూడ్చిన సర్పంచ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని గాజులపల్లి గ్రామం నుండి ఒడేడ్‌కు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయం కావటంతో ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని భావించిన గాజులపల్లి సర్పంచ్ కారెంగుల సుధాకర్ శనివారం గుంతల్లో మట్టిని నింపి రహదారిని మెరుగుపర్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినను పట్టించుకోవటం లేదని ప్రజల సహకారంతో తామే రోడ్డుపైన ఉన్న గుంతలను పూడ్చామని ఆయన తెలిపారు.

## ఘనంగా కొత్త జైపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

రామడుగు, ప్రభాతవార్త:



మండలం లోని గోపాల్ రావుపేట గ్రామంలో కొత్త జైపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను బస్టాండ్ చౌరస్తాలో జైపాల్‌రెడ్డి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ సమస్య వచ్చినా తక్షణమే సహాయం చేస్తున్న జైపాల్‌రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వారు కోరారు. అనంతరం వెంకటేశ్వర దేవాలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడవెల్లి మధుసూధన్‌రెడ్డి, వార్డు మెంబర్ నేరెళ్ల కవితరాజు, ముదిగంటి సంతోష్‌రెడ్డి, పీచు శ్రీపాల్, మల్లేశం, అజయ్, కపిల్, దొనపాటి సుధాకర్‌రెడ్డి, చంద్రమౌళి తదితరులున్నారు.

## మున్సిపల్ చైర్మెన్‌కు కేటీఆర్ అభినందన

కోరుట్ల, ప్రభాతవార్త



స్వచ్ఛ భారత్‌లో భాగంగా కోరుట్ల మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య జాతీయ స్థాయిలో ఉత్తమ మున్సి పాలిటీగా అవార్డు అందు కున్నారు. కాగా జాతీయ స్థాయిలో అవార్డు పొందిన చైర్మెన్ లావణ్యను తెలంగాణ మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఢిల్లీలో అభినందించారు.

# సమస్యాత్మకత గ్రామాలపై ప్రత్యేక పోలీసుల నిఘా....!!!!

## -- మల్యాల సిఐ రమణ మూర్తి

**మల్యాల, ప్రభాత వార్త:**

విజయదశమి, దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా గ్రామాల్లో గొడవలు సృష్టించి, ఘర్షణలకు పాల్పడితే అందుకు బాధ్యులైన వారిపై పోలీస్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని మల్యాల సిఐ డి. రమణమూర్తి తెలిపారు. ఈనెల 5న జరగనున్న విజయదశమి సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మల్యాల సర్కిల్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలాలలో ప్రజలు దసరా, బతుకమ్మ, దేవి నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇప్పటికే పోలీసుల ఆధ్వర్యంలో శాంతి కమిటీలను సూచించడం జరిగిందన్నారు. పండగ పురస్కరించుకొని జమ్మి కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామరస్యంతో వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన అన్నారు. సర్కిల్ పరిధిలో సమస్యాత్మకత గ్రామాలను గుర్తించినట్లు, ఆయా గ్రామాల్లో ప్రత్యేక పోలీసుల బృందాల ఆధ్వర్యంలో అసాంఘిక శక్తులపై అల్లర్లు సృష్టించే వారిపై నిఘా వేయడం జరుగుతుందన్నారు. దసరా వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, అనవసరంగా అల్లర్లు, ఘర్షణలకు పాల్పడితే, వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పండుగను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించి పండుగ విజయవంతంకు సహకరించాలని ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి విజ్ఞప్తి చేశారు.



## మడిపల్లి గౌడ సంఘం అధ్యక్షులుగా కొండపాక రమేష్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

మడిపల్లి గౌడ సంఘం అధ్యక్షులుగా కొండపాక రమేష్ ఎన్నికయ్యారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ గౌడ సంఘం నూతన కమిటిని శనివారం గౌడ సంఘం సభ్యులు గౌడ సంఘం భవనం వద్ద సమావేశమై సభ్యుల అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా కొండపాక రమేష్, ఉపాధ్యక్షులుగా ఒల్లాల చిరంజీవి, కార్యవర్గ సభ్యులుగా పబ్బు కృష్ణమూర్తి, బోనగాని పెద్ద రమేష్, ఒల్లాల లింగమూర్తి, నాగపూరి విజయ్, కందాల చిరంజీవి, ల్యాదల్ల మల్లేష్, ముక్కెర తిరుపతిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నూతన కమిటి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొండపాక రమేష్, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.... తమపై నమ్మకంతో గౌడ సంఘం బాధ్యతలు అప్పగించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని నిలబెడతామని, గౌడ సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులుగా గజవెల్లి మధుసూదన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులుగా గజవెల్లి మధుసూదన్ ఎన్నికయ్యారు. జమ్మికుంట ఫర్టిలైజర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుల సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గజవెల్లి మధుసూదన్, జనరల్ సెక్రటరీగా చిదురాల భాస్కర్, కోశాధికారిగా చిదురాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దోమకుంట్ల రవి, చిదురాల విజయేందర్, మాడిజోటి మహేందర్, జాయింట్ సెక్రటరీగా దోమకుంట్ల రమేష్, పోల్సాని రఘురావు, మాదూరి వీరేశలింగం, కొమురవెల్లి, జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులుగా చిదురాల కృష్ణమూర్తి, ముఖ్య సలహాదారులుగా బుర్ర మల్లిఖార్జున్, నల్ల సత్యనారాయణ, వొల్లాల సంపత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గజవెల్లి మధుసూదన్ మాట్లాడుతూ... మాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నాతోటి కార్యవర్గం సహకారంతో సభ్యుల సూచనల మేరకు సంఘం అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వారు తెలిపారు.




## మంత్రి హరీష్ రావుకు ఫోన్ చేసిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని ఈ విషయాన్ని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్ళడానికి జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ శనివారం ఫోన్ కాల్ చేశారు. మంత్రి మీటింగ్‌లో ఉండడం వలన పిఏ ఫోన్ కాల్ మాట్లాడారు. జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో పేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గత్యంతరం లేక ప్రైవేట్ ఆసుపత్రిలో అప్పులు చేసి వైద్యం చేయించ ుకుంటున్నారని తెలిపారు. మేము కూడా బాధితులమే అని అన్నారు. ఇక్కడ వైద్యులు లేక ప్రైవేటు ఆసుపత్రిలో లక్షలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకున్నట్లు ఆమె తెలిపారు. మంత్రి పిఏ వెంటనే స్పందించి ఈ విషయాన్ని వెంటనే మంత్రికి చెబుతానని, సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు.



## బతుకమ్మ ఘాట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే రవిశంకర్

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంతో పాటు మేడంపల్లి గ్రామంలో నిర్మించిన బతుకమ్మ ఘాట్లను శనివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ ప్రపంచ ఖ్యాతి గాంచిందని, పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ సంబరాలు నిర్విహించుకుని ఒకే చోట బతుకమ్మ నిమజ్జనం ను పండుగలు చేసుకునేందుకు వీలుగా బతుకమ్మ విగ్రహంతో పాటు బొడ్డెమ్మ విగ్రహాలను ఏర్పాటు చేసి ఘాట్లను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి రామ్‌మోహన్ రావు, మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మేడంపల్లి సర్పంచ్ రౌతు గంగ మహేశ్వరి, సింగిల్ విండో చైర్మన్ రామలింగ రెడ్డి, మధుసూదన్ రావు, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శివకుమార్, రైతుబంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, నాయకులు రౌతు రవి వర్మ, జగదీశ్వర్, తాటిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ పూజ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గాకాలనీ త్రిశుల్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపం దగ్గర 7వ వార్డులోని మహిళలు అందరూ కలిసి అత్యంత భక్తి



శ్రద్ధలతో ఘనంగా కుంకుమ పూజ చేశారు. సకల దోషాలు, సకల అరిష్టాలు పోగొట్టి, సకల ఆయురారోగ్యాలను, అష్టఐశ్వర్యాలను ఇచ్చే దుర్గామాత భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన వారికి, ఎల్లప్పుడు తోడుగా ఉంటూ, వారి వంశవృద్ధిలో, రాజకీయ అభివృద్ధిలో, కుటుంబం అభివృద్ధిలో తోడుగా ఉంటూ, మహిళలపై ఆగాయిత్యాలు జరగకుండా రక్షణగా ఉంటూ, చెడు కలిగించే వారిపై మహిషాసుర మర్ధిని వలె ప్రతి మహిళను కాపాడుతున్న అపర ఆదిశక్తి దుర్గామాత అని, మహిళలు నిత్యం కుటుంబం, భర్త, పిల్లల కోసం ఆదిపరాశక్తి, దుర్గామాత దేవిని అరాధిస్తూ, దేవి ఆశీర్వాదంతో వార్డు ప్రజలు ఎల్లప్పుడు వర్ధిల్లాలని దుర్గామాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్, దుర్గాకాలని త్రిశుల్ యూత్ కార్యవర్గ సభ్యులు మాడిశెట్టి సతీష్, అనుమాండ్ల సాయిచరణ్, పంతాటి అరవింద్, ముకుంద సాయివంశీ, పంచాగిరి అఖిల్, రాధ, భరత్, వంతడపుల నవీన్, ఆకుల అంజి, న్యాలం ప్రకాష్, విలాసాగర్, శ్రీధర్, గడ్డి రవితేజ, భోగం రాజేందర్, పసరగొండ రాంబాబు, ఎడ్ల ప్రణీత్, అవినాష్, గుండా సాయి సిద్ధు, 7వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు హమాలీలకు దుస్తుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల వ్యవసాయ మార్కెట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హమాలీలు, చాట మహిళ కార్మికులకు మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో



శనివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దుస్తులను పంపిణీ చేశారు. మార్కెట్ కమిటి ద్వారా ప్రత్యేక హామాలీలకు, మహిళా కూలీలకు ప్రోత్సాహకంగా దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, మల్యాల జడ్పిటిసి రామ్‌మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, రైతుబంధు అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు తాటిపాముల రాజేందర్, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ శివకుమార్, మార్కెట్ కమిటి కార్యదర్శి రాజేందర్, అధికారులు శ్రీదేవి, జగదీశ్వర్, మండల సభ్యులు అజారుద్దీన్, నాయకులు జున్ను సురేందర్, జోగిన్‌పల్లి శ్రీనివాస్ గౌడ్, రియాజ్‌తో పాటు పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## కేసీఆర్ బతుకమ్మ చీరలతో మహిళల ఆట పాటలు

**మల్యాల, ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కానుకగా పంపిణీ చేసిన బతుకమ్మ చీరలతో శనివారం మల్యాల మండలం పోతారం గ్రామంలో పలువురు మహిళలు ఘనంగా బతుకమ్మ చీరలతో మహిళలు వివిధ రంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను పేర్చి కోలాటాలు ఆటపాటలతో అలకరించారు.

# ప్రజల హక్కులను అడ్డుకోవడం సమంజసం కాదు..

**- ఎమ్మెల్యే జోగురామన్న**

జైనథ్, ప్రభాతవార్త

ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను అడ్డుకోవడం సమంజసం కాదని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆసరా పింఛన్ల కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొని, అర్హతల గల లబ్దిదారులకు కార్డులను అందజేశారు. కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికి 2016 రూపాయలను నగదును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. మొదట గ్రామస్తులకు బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదిలాబాద్ నియోజకవర్గంలో 30,672 మందికి పింఛన్ కార్డులను అందజేసి ఆరు కోట్ల



రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పేదవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుంటే కొంత మంది నాయకులు ప్రజాస్వామ్య పాలనపై అవగాహన రాయిత్యంతో ప్రజా సంక్షేమ ఫలాలను అడ్డుకునే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. అలాంటి నాయకులను ప్రజలు గుర్తించి బుద్ది చెప్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్దన్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, సర్పంచ్ కోల సుమ, ఎంపీటీసీ భోజన్న, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త



## కేలాపూర్ వరకు పొర్లు దండాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త

దేవిమహా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామంలో రేణుక మాత స్వామి వారు పొర్లుడు దండాలతో మహారాష్ట్రలోని కేలాపూర్ వరకు యాత్రను కొనసాగిస్తున్నారు. ఈయాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొని ప్రారంభించారు. మొదట ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారు చేస్తున్నటువంటి ఈ మహాప్రదక్షణలో భక్తులను అధిక సంఖ్యలో పాల్గొనడం జరుగుతుందన్నారు. భక్తి మార్గంలో మానసిక ప్రశాంతతతో పాటు భక్తి మార్గాన్ని పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మారిశెట్టి గోవర్దన్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, సర్పంచ్ కోల సుమ, ఎంపీటీసీ భోజన్న, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి భక్తులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత వేడుకలు

సిరికొండ, ప్రభాతవార్త

ప్రజలు దేవీ నవరాత్రి పూజలు ఘనంగా జరుపుకుంటున్నారు. మండల కేంద్రంలోని ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా దుర్గామాతను మండల కేంద్రంలో ప్రతిష్ఠించి భక్తి శ్రద్దలతో నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గ్రామంలోని చిన్నా పెద్ద మహిళలు పెద్ద ఎత్తున ఉపవాసాలు పాటిస్తున్నారు. ఉదయం, సాయంత్రం దుర్గామాతకు అర్చకులతో ప్రత్యేకంగా దంపతులతో పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రుల్లో భాగంగా దుర్గామాను నిల్చబెట్టిన ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపు 50 జంటల వరకు దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం 100 మందికి పైగా మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం దుర్గామాత ఆధ్వర్యంలో నగర భోజనం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## రేషన్ బియ్యం అక్రమాలపై సీబీఐతో దర్యాప్తు చేపట్టాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పెద్ద మొత్తంలో జరిగిన ఎంఎల్ఎస్ పాయింట్ రేషన్ బియ్యం అక్రమాలపై సీబీఐతో విచారణ చేపట్టాలని బీజేపి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో రేషన్ అక్రమాలపై సీబీఐతో విచారణ చేపట్టాలని కోరుతూ కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపి జిల్లా ఉపాధ్యాక్షుడు ఖాండ్రె విశాల్ మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్‌లో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలపై కేవలం గోదాం ఇంచార్జి కాకుండా మరి కొందరు ఉన్నారని ఆరోపించారు. ఇంచార్జి ఒక్కడే 40 లారీల రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం వీలు కాదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం రేషన్ బియ్యంను సరఫరా చేస్తుంటే ఇక్కడ ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై త్వరలోనే సీబీఐతో విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు రాధిక, సువిత్, మందన, సత్యనారాయణ, గణేష్, పవన్, సాయి, బాపూజి, తదితరులు ఉన్నారు.



## గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించడంపై హర్షం

**– ముఖ్యమంత్రి కేసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం**

జైనూర్, ప్రభాతవార్త

దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించడంపై శనివారం జైనూర్ మండల కేంద్రంలో గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు ముందు ముఖ్యమంత్రి కేసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని వసతులు తెలంగాణ రాష్ట్రంలోని వసతులు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ కల్పిస్తున్నారన్నారు. 10శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మకమైన నిర్ణయమన్నారు. దీంతో గిరిజనులకు పూర్తిగా న్యాయం జరుగుతుందన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపునిస్తున్న ముఖ్యమంత్రి ఇప్పుడు ఈ చారిత్రాత్మిక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు ఎప్పటికి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతి లక్ష్మణ్, మడావి భీంరావు, నాగోరావు, టీఆర్ఎస్ సిర్పూర్-యు మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు, నాయకుడు మెస్రం అంబాజిరావు, ఆత్రం రవి, పంద్ర శేకు, తదితరులు ఉన్నారు.



సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నేరడిగొండ, ప్రభాతవార్త

గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని నేరడిగొండ మండల కేంద్రంలో ఎంపీపీ రాథోడ్ సజన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని, ఎన్నో విధాలుగా తోడుగా నిలుస్తున్నారని కేసీఆర్ లాంటి సీఎం ఉండడం మన గర్వకారణ అని చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచులు మహేందర్ సుభాష్, పార్టీ నాయకులు శివారెడ్డి, మద్దెల నారాయణ, గ్రామస్తులు, గిరిజన సంఘాల పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన జాగృతి జిల్లా అధ్యక్షుడు పర్స చంద్రశేఖర్

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

*తెలంగాణ జాగృతి కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు పర్స చంద్రశేఖర్ శనివారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన బాలకవి వివేక్ రాసిన బంగారు బతుకమ్మ కవితను అందజేసి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యారంగ సమస్యలపై వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు.*

# గిరిజనుల ఆనందోత్సవాలు..

**- రిజర్వేషన్లు పెంపుపై సీఎంకు ఎమ్మెల్యే రేఖానాయక్ ధన్యవాదాలు**

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

గిరిజన రిజర్వేషన్‌లు 6శాతం నుంచి 10శాతానికి పెంచిన ఘనత మా అధినేత సీఎం కేసిఆర్‌కి, తెరాస ప్రభుత్వం కే దక్కుతుందని ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్ అన్నారు. అలాగే యాతవ్ గిరిజనజాతి పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మా గిరిజన జాతిపై కక్ష గట్టి మమ్ములను అనుచుతున్న విధానాన్ని చూసి సీఎం కేసిఆర్ తీసుకున్న సమోసా పేతమైన నిర్ణయంతో గిరిజన జాతి యొక్క చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన మీకు జీవితకాం రుణపడి ఉంటామని అన్నారు. రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించినప్పటి నుండి ఇతర పార్టీల వారు గిరిజనులను మభ్యపెడుతున్నారని ఎన్నో విమర్శలు చేశారు. మా నాయకుడు కేసిఆర్ పెంచి చూపించారు. ఇప్పుడు వాళ్ల ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు అని ఎద్దేవ చేశారు. రానున్న కొద్ది రోజుల్లో త్రపీ ఒక్క గిరిజనులకు గిరిజన బంధు ఫలాలు అందుతాయని అన్నారు. అనంతరం గిరిజన నాయకులతో కలిసి బాణసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ వార్త



## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

*** అమ్మవారి దీక్షలు చేపట్టిన భక్తులు**

ముథోల్, ప్రభాతవార్త

ముథోల్ నియోజకవర్గ వ్యాప్తంగా దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారు ప్రతీ రోజు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరిలో స్నానం ఆచరించి అమ్మవారిని ఆదర్శించుకుంటున్నారు. అదే విధంగా ముథోల్, తానూర్, భైంసా, లోకేశ్వరం మండలాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నియమ నిష్టలతో దీక్షలు చేపట్టారు. ఉదయం, సాయంత్రం సమయంలో అమ్మవారిని దేవ పండితుల మంత్రోశ్చరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అంవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.



## వైభవంగా సామూహిక కుంకుమార్చన

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

మండలంలోని ఎర్వా చింతాల్ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పవర్ రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. దేవి నవరాత్రుల్లో భాగంగా 6వ రోజు శనివారం రోజున అమ్మవారు మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. రూ. 4200లతో అమ్మవారిని అలంకరించారు. జగన్మాత మహాలక్ష్మి అవతారంలో దుష్టసంహారం చేసి లోకాలు కాపిడినట్లు పురాణాలు చెబుతున్నాయి. దుర్గా మాత మండపం వద్ద సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ మాంగల్యబలం గట్టిగా ఉండాలని, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తు అమ్మవారి వద్ద కుంకుమార్చన పూజలను భక్తి శ్రద్ధలతో చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండలంలోని పీచర మరియు రాజాపూర్ గ్రామాలలో బతుకమ్మ చీరలను జడ్పిటిసి ఓస రాజేశ్వర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆడపడుచులకు కానుకగా బతుకమ్మ చీరలను ప్రభుత్వం పంపిణి చేయడం ప్రజలందరూ బతుకమ్మ , దసరా పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఓస రాజేశ్వర్ , సర్పంచ్‌లు బుర్రిలత భూమేష్, సాతం బోర్రవ్వ, ఎంపిటిసి తిప్పని రాజేశ్వర్,ఎంపిడిఓ శేఖర్, ఎంపిఓ నసిరుద్దీన్, పంచాయతీ సెక్రటరి సాయి ప్రసాద్, ఐకేపి ఏపీఎం వాణిశ్రీ, సీసీలు దినేష్, నరేందర్, రవి,ఎఫ్ఏబి సరస్వతి, రైతు సమన్వయ సమితి చైర్మన్ శాతం గంగారం, నాయకులు భూమేష్, భూమన్న, సుభాష్ పాల్గొన్నారు.



చీరలు పంపిణి చేస్తున్న దృశ్యం

## ప్రతిభకు పేదరికం అడ్డురాదు

**- ఎస్పీ సురేష్‌కుమార్**

ఆసిఫాబాద్, ప్రభాతవార్త



ప్రతిభకు పేదరికి అడ్డురాదని, అభ్యర్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆకాంక్షించారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టడి సర్కిల్‌ను సందర్శించి విద్యార్థులకు దిశ నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని దీనికి గాను తీవ్రంగా శ్రమించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని పేర్కొన్నారు. కృషి,పట్టుదల, తపన, సమయపాలన మన విజయంలో కీలకపాత్ర పోషిస్తాయని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఊశన్న, రాజశేఖర్, స్టడి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

**- ఆర్కే7 గని మేనేజర్ సాయి ప్రసాద్**

**- పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో సుదీర్ఘ కాలం విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన ఉద్యోగులు సంస్థకు అందించిన సేవలు వెలకట్టలేనివని ఆర్కే గని మేనేజర్ సాయి ప్రసాద్ అన్నారు. పదవి విరమణ పొందిన పలువురు ఉద్యోగులను శనివారం గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గని మేనేజర్ పూలమాల, శాలువాతోఘనంగా సన్మానించారు. అనంతరం ప్రశంసా పత్రం, టర్మినల్ బెనిఫిట్స్, పే ఆర్డర్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా గని మేనేజర్ మాట్లాడుతూ వారి శేష జీవితం సుఖ, సంతోషాలు, చక్కటి ఆరోగ్యంతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అండర్ మేనేజర్ రవీందర్, పిట్ ఇంజనీర్లు ప్రవీణ్, సుధీర్, పిట్ సెక్రెటరీ మెండె వెంకటి, సెక్రెటరీ టి.రమేష్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ ప్రేమ్, తెబొగకాసం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల అధికారిక వైబ్‌సైట్‌లో మెరిట్ జాబితా

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ జి. సుబ్బారాయుడు**

మంచిర్యాల, ప్రభాతవార్త :

జాతీయ ఆరోగ్య సంస్థ పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో ఒప్పంద / పొరుగు సేవల పద్దతిన పని చేయుటకు ఎంఎల్‌పిహెచ్ఎన్ మెరిట్ జాబితాను మంచిర్యాల జిల్లా అధికారిక ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్‌లో ఉంచడంతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ నోటీస్ బోర్డులో ఈ నెల 2వ తేదీ నుండి ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ జి. సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబిబిఎస్ పోస్టుకు 7 ఆయుష్ వైద్యాధికారి పోస్టుకు 92, బిఎస్‌సి నర్సింగ్ / జిఎన్ఎం పోస్టుకు 54 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

## బాసరకు వీఆర్‌ఏల పాదయాత్ర

ముథోల్,ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వీఆర్‌ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 69వ రోజుకు చేరుకుంది. శనివారం మండల కేంద్రమైన ముథోల్‌లోని తహసీల్దార్ కార్యాలయం నుండి పాదయాత్రగా వీఆర్‌ఏలు బాసరకు వెళ్లఆరు. వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు వరుగంటి రాము మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం ఉపాధ్యాక్షుడు గంగాధర్, కార్యదర్శి షేక్ అమీర్, వీఆర్‌ఏలు సాయినాథ్, సాయన్న, ధమ్మ మిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## ముథోల్‌లో పెన్షన్ కార్డుల పంపిణీ

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండల కేంద్రంలోని లబ్దిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్‌కార్డులను పోస్టాఫీస్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవ్ గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ అనూష, తపాలా సిబ్బంది పంకజ్ సూత్రావే, ముథోల్ మండల గ్రామీణ వైద్యుల అధ్యక్షులు చాతరాజు దుర్గా ప్రసాద్, వార్డు సభ్యులు శంకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# మంచిర్యాల వార్త

# వృద్ధాప్యంలో అందరితో కలిసిమెలిసి సంతోషంగా జీవించాలి

**★ కలెక్టర్ భారతి హోళీకేరి**

**మంచిర్యాల, ప్రభాతవార్త**

వృద్ధాప్యంలో అందరితో కలిసిమెలిసి సంతోషంగా జీవించాలని, వృద్ధులు ప్రశాంతంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని షాదిఖానాలో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని సమస్యల పరిష్కారం అవసరాల కొరకు ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఏర్పాటు చేయడం జరిగిందని, వృద్ధులు ఈ నెంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వయోవృద్ధులు ఆలపించిన గేయాలు, వయోవృద్ధుల అసోసియేషన్ నుండి పలువురు అందించిన సందేశాలను ఆకట్టుకున్నాయి.



అనంతరం పలువురు వయోవృద్ధులను సన్మానించడంతో పాటు వృద్ధుల హెల్ప్‌లైన్ నెంబర్‌తో కూడిన చేతి పట్టీలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి చిన్నయ్య జిల్లా పంచాయితీ అధికారి నారాయణరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, డేకేర్ సెంటర్ అధ్యక్షులు మొండయ్య, సిడిపిఓలు జిల్లా బాలల సంక్షేమాధికారి ఆనంద్, వయోవృద్ధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముభారఖ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, ప్రభాతవార్త :**



బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు 27,03,132 రూపాయలు కళ్యాణలక్ష్మి మరియు షాదీముభారఖ్ చెక్కులను అందజేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అందజేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ... పేద ప్రజల కష్టాలు తెలిసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కులమతాలతో సంబంధం లేకుండా ఏ పేద కుటుంబంలో ఆడపల్లి వివాహం జరిగిన వివాహ కానుకగా కళ్యాణలక్ష్మి మరియు షాదీముభారఖ్ పేరుతో 1,00,116 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సత్యనారాయణ, ఎంపీటీసీలు సర్పంచులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త :**

లక్షెట్టిపేటలోని స్థానిక ఐబీలో రెండోసారరి మహిళలతో కిక్కిరిసిపోయింది. కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మహిళలకు బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేశారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధి మరియు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మహిళలు ఆడపడుచులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా సురేఖ గారు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద మహిళకు బతుకమ్మ కానుక చీరలు ఇవ్వాలని సంకల్పించినట్లు తెలిపారు. 2018లో తాను ఓడిపోయినప్పుడు చీరల పంపిణీ కార్యక్రమం నిలిచిపోతుందని ప్రత్యర్థులు ప్రచారం చేశారని ఆయన విమర్శించారు. ఆపదలో ఆదుకోవడంలో కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఉంటుంది అని ప్రేమ్‌సాగర్ రావు తన శకినత మేరకు సేవా కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నారని ఆపదలో ఉన్న ప్రజలను ఎప్పుడు ఆదుకుంటారని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం, మండల అధ్యక్షులు పింగళి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు, కౌన్సిలర్ చింత సువర్ణ, పెద్ద వెంకటేష్, ఎంపీపీ అన్నం చిన్నాన్న మంగల, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, గుత్తికొండ శ్రీధర్, నవాబ్, హాజీ, షఫీ, రాందేని చిన్న వెంకటేష్, సూరం చంద్రమౌళి ముజ్జు, మూల కిషన్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు పరిరక్షణ సమితి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాండ్ల శ్రీనివాస్

**మంచిర్యాల, ప్రభాతవార్త :**



సమాచార హక్కు పరిరక్షణ సమితి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా వేముల రమేష్‌లను నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆదేశాల మేరకు రాష్ట్ర కోఆర్డినేటర్ ఉత్తరయ్య జారీ చేశారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గోలి శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ వైద్య శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు డా॥ రెవెల్లి రాజలింగు, ఉపాధ్యక్షులు మాదాసు వెంకటేశ్వరర్లు, నస్పూర్ మండల అధ్యక్షుడు రామిల్ల రాజేశ్ చేతులమీదుగా నూతనంగా నియమించబడిన వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు తీసి సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ సంస్థకు ఎలాంటి అవరోధాలు కలుగకుండా సంస్థ అభివృద్ధికి తోడ్పడుతూ అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సంస్థను ముందుకు కొనసాగిస్తానన్నారు. మా మీద పూర్తి నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొమ్మరవోయిన కేశవులు గారికి రాష్ట్ర కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య ముదిరాజ్ గారికి హృదయపూర్తిక ధన్యవాదాలు తెలిపారు.

## ఏఐటీయూసీ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



అక్టోబర్ 9న బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించే ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో గోడ ప్రతులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు మిట్టపల్లి వెంకట్‌స్వామి, మేకల దాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో ప్రైవేటు భాగస్వాములు అయ్యే వారికి కార్మిక హక్కులు లేకుండా సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు వేతనాల ఒప్పంద చట్టాలు లేకుండా మొత్తం కార్మిక చట్టాలే లేకుండా చట్టాలను నాలుగు లేబర్ కోడుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని బీజేపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మరో పక్క కేసీఆర్ అధికారంలోకి వచ్చాక అసంఘటితంగా కార్మికుల పొట్టగొడుతూ ప్రభుత్వం కనీస వేతనాల కమిటీ ఏర్పాటు చేయకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 9న జరిగే జిల్లా మహాసభలో పలు తీర్మాణాలను ఆమోదం తెలుపుకొని మరిన్ని కార్మిక పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్తిమ, చిప్ప నర్సయ్య, సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జి రేగుంట చంద్రశేఖర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి డి.ఆర్. శ్రీధర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు గుండ సోనియా, ఆహ్వాన కమిటీ సభ్యులు మరియు సిపిఐ, ఏఐటియుసి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిర్ధేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**- రక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి**

**- సింగరేణి డైరెక్టర్లు చంద్రశేఖర్, బలరాం, సత్యనారాయణ**

**నస్పూర్, ప్రభాతవార్త**



2022-23 ఆర్థిక నంవత్సరానికి గాను శ్రీరాంపూర్ ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్య సాధనకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సింగరేణి డైరెక్టర్లు చంద్రశేఖర్, బలరాం, సత్యనారాయణలు అన్నారు. గత నెలలో శ్రీరాంపూర్ ఏరియాలో భూగర్భని, ఉపరితల గనులు సాధించిన ఉత్పత్తిపై సమీక్ష నిర్వహించారు. శనివారం నిర్వహించిన వీడియో కన్ఫరెన్స్‌లో వారు మాట్లాడుతూ రక్షణతో కూడిని ఉత ్పత్తి సాధనతోనే సంస్థ పురోభివృద్ధి చెందుతుందని, నిర్ధేశిత ఓబి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, ఉత్పత్తి చేసిన బొగ్గును సరైన సమయంలో వినియోగదారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం త్యాగరాజు, శ్రీరాంపూర్ ఏరియా ఉపరితల గనులు పిఓలు వి.పురుషోత్తమ రెడ్డి, ఏ, రాజేశ్వర్ రెడ్డి, డిజియం (ఐఈడి) చిరంజీవులు, ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం హర్షణీయం

**- శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు రాధా కుమారి**

**నస్పూర్, ప్రభాతవార్త**



మహిళా ఉద్యోగులు తమ విధులు నిర్వర్తిస్తూనే తెలంగాణ పండుగ బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం హర్షణీయమని శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు రాధా కుమారి అన్నారు. శనివారం శ్రీరాంపూర్ సెంట్రల్ నర్సరీలో నిర్వహించిన బతుకమ్మ ఆట-పాట కార్యక్రమానికి సేవా అధ్యక్షురాలు రాధా కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, సునీత రాజేశ్వర్ రెడ్డి, అరుణ సత్యనారాయణ, సూర్య లక్ష్మి వెంకటేశ్వర రావు, సుజాత వెంకటేశ్వర్ రెడ్డి, సుధా నాగేశ్వర రావు, అమృత చంద్రశేఖర్, సఫియా అబ్దుల్ ఖాదర్, రాజేశ్వరి మల్లయ్య, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ, సీనీయర్ పిఓ కాంతా రావు, జియం కార్యాలయ మహిళా ప్రతినిధి ఆకుల అచల, సేవా కార్యదర్శి కొట్టె జ్యోతి, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ పండుగకు అవరమైన ఏర్పాట్లు చేయాలి

**- శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

**నస్పూర్, ప్రభాతవార్త**



ఈ నెల 3వ తేదీన నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయ్‌లో నిర్వహించే సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి సంబంధిత విభాగాల అధిపతులకు సూచించారు. మనోరంజన్ సముదాయ్ ప్రాంగణాన్ని జియం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, డిజియం (సివిల్) శివరావు, డిజియం (వర్ క్షాప్) చంద్రశేఖర్ రెడ్డి, డిజియం (పర్సనల్) పి.గోవిందరాజు, ఎస్ఈ (ఈఅండ్ఎం) సతీస్ చక్రవర్తి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, సీనియర్ పిఓ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ పెట్టడం హర్షణీయం

**సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ పంతులా నాయక్**





జైపూర్,ప్రభాతవార్త

ఆదివాసిలకు 10శాతం రిజర్వేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం పెంచడం హర్షణీయమని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ పంతులా నాయక్ పేర్కొన్నారు. శనివారం అంబేద్కర్ విగ్రహానికి, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం గిరిజనులకు 6శాతం ఉన్న రిజర్వేషన్‌ను 10శాతం వరకు పెంచి గిరిజన గ్రామాల్లో ఉన్నటువంటి విద్య, వైద్య, విద్యుత్, రోడ్ల సమస్యల కొరకు వందల కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నామని నివేదికను ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా బంజారా భవన్, ఆదివాసి భవన్‌లను ఆదివాసి జాతికి అంకితం చేసిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ సెక్రటరేట్‌కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును నామకరణం చేయడం హర్షణీయమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజనులందరూ ఐక్యంగా ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆదివాసిలు రాబోయే రోజుల్లో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అక్టోబర్ 1వ తేదిన గుర్తిండిపోయే లాగ జీవో ప్రకటించిన సీఎం కేసీఆర్, స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులకు, ఉద్యోగ సంఘాల నాయకులకు, విద్యార్థి సంఘాల నాయకులకు, రిజర్వేషన్ కోసం పోరాటాలు చేస్తున్న సంఘాలకు, నాయకులకు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన సంక్షేమ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఇస్లావత్ గోపాల్ నాయక్, సంపత్‌కుమార్, భీమానాయక్, వీరన్న, దరావత్‌రాజేష్, సుందర్‌నాయక్, సురేష్‌నాయక్, బానోత్ గంగాధర్, భుక్య అమర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిల ఆగడాలకు చెక్..

**✷ మహిళల భద్రతలకు షీ టీమ్‌లు ✷ ఫిర్యాదుల స్వీకరణ సాంకేతిక పరిజ్ఞానం**
**✷ కాగజ్‌నగర్ డీఎస్పి ఆధ్వర్యంలో షీటీం బృందం అవగాహన కార్యక్రమాలు ✷ వేధింపులపై ఫిర్యాదులు చేయాలంటున్న పోలీసులు**

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త



కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళల భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్‌లు ఆవతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, విద్యాసంస్థలు పరిస ప్రాంతాలల్లో షీ టీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నారు. కాగజ్‌నగర్ డివిజన్‌లోని ఆయా మండలాల పరిధిలో కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ ఆధ్వర్యంలో షీటీం ఇంచార్జి ఏఆర్ ఎస్ఐ బిహెచ్ శ్రీనివాస్,కానిస్టేబుల్‌లు రమాదేవి, సునిత ఆ శాఖ పనితీరుపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బస్టాండ్, రైల్వేస్టేషన్, కళాశాలలు, పాఠశాలు,పలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తున్నారు. తాము పనిచేస్తున్న రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారు. అయినా వారికి ఆకితాయిల వేధింపులు తప్పడం లేదు. వారి రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం షీటీమ్‌లను ఏర్పాటు చేసింది.

### భద్రతకు ప్రాధాన్యం...

మహిళలు, విద్యార్థుల రక్షణకు షీ-టీమ్ బృందాలు నిరంతరం కృషిచేస్తున్నాయి. తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగడాలను వీడియో రికార్డ్ చేయడంతో పాటు కొన్ని సందర్భాల్లో కేసులు సైతం నమోదు చేస్తున్నారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో ఏదు మండలాలకు టీమ్‌లో షీటీమ్ బృందం పనిచేస్తుంది.

### అవగాహన సదస్సులు..

చీటింగ్‌పై పోలీసు శాఖ అవగాహన సదస్సులకు కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో దహెగాం, పెంచికల్‌పేట్, చింతలమానేపల్లి, కౌటాల, సిర్పూర్(టి), కాగజ్‌నగర్ మండలాలతో పాటు కాగజ్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహిస్తోంది. షీటీం బృందం ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలలల్లో వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. ఆకతాయిలు వెంటపడి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100 లేదా 9346987215 నెంబర్‌లో సంప్రదించాలని పోలీసులు సూచిస్తున్నారు.

### ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

**- కరుణాకర్, డీఎస్పి, కాగజ్‌నగర్**

బస్టాండ్, రైల్వేస్టేషన్, పాఠశాలలు, కళాశాలల వద్ద మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో మహిళల రక్షణపై షీటీం బృందం ద్వారా ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పాఠశాలలు, కళాశాలలు, ఆయా రద్దీగా ఉండే ప్రాంతాల వద్ద షీటీమ్ ఫోన్ నెంబర్లు తెలిసేలా ఏర్పాటు చేశాం. ఆకతాయిల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు నిర్భయంగా ముందుకు రావాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.





క్యూఆర్ కోడ్‌పై అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు, కాగజ్‌నగర్ బస్టాండ్‌లో అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





# 58,11,116 నోట్ల కరెన్సీతో అమ్మవారికి అలంకరణ

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త



పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని శనివారం లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 58,11,116 నోట్ల కరెన్సీతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకరణ ప్రత్యేకంగా ఉండడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ అలంకరణలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం,బాలల సంఘం, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు దసరా కానుకగా 10శాతం రిజర్వేషన్

**- జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

ఆదివాసిలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 10శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తు జీవో విడుదల చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో గిరిజన ఆదివాసిలతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ చేయడంతో పల్లెల్లో ,గూడాల్లో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జీవోను ప్రకటించినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జడ్పి చైర్మన్

# ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

**- వారానికి ఒకరోజు వయోవృద్ధులకు వైద్యసేవలు - జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారానికి ఒకరోజు వయోవృద్ధులకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలు శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ చట్టం ద్వారా వారికి సత్వర న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ చట్టం ప్రకారం సంరక్షణకు, నిరాదరణకు గురైన వయోవృద్ధులు రెవెన్యూ డివిజనల్ అధికారికి సాధారణ దరఖాస్తు సమర్పిస్తే చాలని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే అప్పిలేట్ అధికారిగా ఉన్నతాధికారులకు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అయితే కొంతమంది భూతగాదాలను కూడా ఈ చట్టం ద్వారా ఆశ్రయిస్తున్నారని, ఇది సరికాదన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులను గిఫ్ట్‌డీడ్ చేసినప్పుడు అందులో తప్పనిసరిగా షరతులను పెట్టాలని తెలిపారు. భవిష్యత్తులో పిల్లలు పట్టించుకోని పక్షంలో ఈ గిఫ్ట్ డీడ్ చెల్లదని, ముందే దస్తావేజుల్లో పేర్కొనాలని సూచించారు. అప్పుడే ఆ గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేయవచ్చున్నారు. అనంతరం వివిధ రంగాలలో సేవలు అందించిన, అందిస్తున్న వయోవృద్ధులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి.వి.శ్యాం ప్రసాద్‌లాల్, గరిమా అగర్వాల్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, జిల్లా శిశు సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి జువేరియా, జిల్లా విధ్యాశాఖాధికారి జనార్ధన్‌రావు, వడ్లూరి వెంకటేశం, సత్తయ్య, మోసం అంజయ్య, పెండ్యాల కేశవరెడ్డి, తొడుకునూరి భిక్షపతి, మహ్మద్ హబీబ్, చంద్రయ్య, నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, మహ్మద్ హుస్సేన్ తదితరులున్నారు.

## వయో వృద్ధుల పట్ల ప్రేమతో, బాధ్యతాయుతంగా ఉండాలి

**- అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్ - వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి 14567 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** వయో వృద్ధులతో ప్రేమతో, బాధ్యతాయుతంగా ఉండాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధ మహిళల స్థితిస్థాపకత, సహకారం అనే థీమ్‌తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లు పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయో వృద్ధుల పట్ల ప్రేమతో, బాధ్యతాయుతంగా, గౌరవంగా మెలగాలని అన్నారు. వారు జీవితంలో ఎదుర్కొన్న వొడి దొడుకులతో సమస్యలు రాకుండా భావితరాలకు మార్గదర్శకులుగా ఉంటూ సన్మార్గంలో నడిపిస్తారని, మనల్ని కంటికి రెప్పలా చూసుకున్న తల్లిదండ్రులను వయస్సు మళ్లీన తరువాత వారిని జాగ్రత్తగా చూసుకోవాలని, ఇది మన బాధ్యతని, బాధ్యతను విస్మ రించరాదని అన్నారు. కుటుంబ వ్యవస్థలో వయో వృద్ధులు చురుగ్గా ఉంటూ మంచి మార్గం, విలువలు చిన్నప్పటి నుంచి పిల్లలకు నేర్పిస్తే చిన్న చిన్న సమస్యలకు ఆత్మహత్యలు, వైవాహిక జీవితాలలో విడాకులు తీసుకోవడం తక్కువ అవుతాయని అదనపు కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. సుల్తానాబాద్‌లో 50లక్షల వ్యయంతో ప్రభుత్వం వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తుందని, నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, గోదావరిఖని ప్రాంతంలో మరో వృద్ధాశ్రమం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా వయో వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. వృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్న వారిని అదనపు కలెక్టర్లు సన్మానించారు. వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా తయారు చేసిన ఎల్డర్ లైన్ సే దోస్తీ టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఫ్రెండ్ షిప్ బ్యాండ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిడబ్ల్యూఓ రౌఫ్ ఖాన్, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు చంద్రమౌళి, పిటి.స్వామి, జివి రాజు తదితరులున్నారు.

## బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సింగరేణి సిఅండ్ఎండి వీడియో కాన్ఫరెన్స్

మొదటి పేజీ తరువాయి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ అన్ని ఏరియాల జిఎంలతో ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, మెరుగైన రక్షణ చర్యలకు ప్రణాళికలు, కార్మికుల ఆరోగ్యం, సంక్షేమంకు సంబంధించి పలు విషయాల గురించి వీడియో కాన్ఫరెన్స్‌ను శనివారం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ 1 నుంచి డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పిపి ఎన్.బలరాం ఐఆర్ఎస్, ఆర్జీ 1 ఏరియా జిఎం కె.నారాయణ, జిఎం ఎస్టేట్స్ కార్పొరేట్ డి.రవి ప్రసాద్, జిఎం ఎస్ఓటూడైరెక్టర్, కార్పొరేట్ ఎన్.సుధాకర్ రావు, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, జిడికె ఓసిపి 5 పివో చంద్రశేఖర్, డిజిఎం ఐఇడి ఆంజనేయులు తదితరులున్నారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరంకు గాను నిర్దేశించి ఉత్పత్తి సాధించేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, ఏరియాల వారీగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు లక్ష్యాల సాధనకు చేపట్టాల్సిన ప్రణాళికలు, నష్టాన్ని తీర్చేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, ఉపరితల గని, భూగర్భ గనుల నుంచి త్వరిత గతిన బొగ్గు రవాణా చేసేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, ఉపరితలగనులలో ఓబి తొలగింపు పనులు, ఓబి తొలగింపునకు సంబంధించి ఒప్పందాలు, వాటి స్థితి గతులు, నూతన ప్రాజెక్ట్‌కు సంబంధించి చేపడుతున్న పనులు, ఇందుకు సంబంధించిన పనుల పురోగతి, ఉపరితల, భూగర్భ గనులలో యంత్రాల వినియోగం, వాటి పని తీరు, గనులలో చేపడుతున్న రక్షణ చర్యలు, ఏరియాకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు, ఏరియాకు సంబంధించిన ఇతర అంవాలపై అన్ని ఏరియాల జిఎంలకు దిశా నిర్ధశం చేశారు.



## తల్లిదండ్రుల పోషణ పిల్లల భాద్యత

**- అదపనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ పిల్లల భాద్యత అని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేడుకలను జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల పిల్లలు బాధ్యతయుతంగా ఉండాలని వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసుకోవాలని తెలిపారు. వృద్ధుల సంక్షేమం చట్టం 2007 నియమావళి 2011పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అసరా పెన్షన్ ప్రవేశపెట్టి అర్హులైన వృద్ధులకు 2016 అందిస్తుందని తెలిపారు. కావాల్సిన అవసరాలను పిల్లలు తీర్చాలని, లేని పక్షంలో చట్టా ప్రకారం వయోవృద్ధులకు తమకు ఉన్న సమస్యలు స్థానిక తహసిల్దార్ అర్‌డివో ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, సిడిపిఓ అలేఖ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలి

**- ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి**
**- నిత్య జీవితంలో యోగా, వాకింగ్ ఒక భాగం చేసుకోవాలి**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** క్రమశిక్షణ, నిబద్ధతో ప్రజల మన్ననలు పొందేలా పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. తంగళపల్లి మండలం తాడూరులోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్, సివిల్ పోలీసు సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హాజరై గౌరవ వందనం స్వీకరించి సిబ్బందిచే ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్, సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట యోగా, ధ్యానం, నడక ఏదో ఒకటి చేయాలని, సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలని, రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేసుకోవాలని సూచించారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ, యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్‌నెస్‌కి ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలా పనిచేస్తూ పోలీసుశాఖకు, జిల్లాకి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా సర్వీస్‌కు సంబంధించి సమస్యలు ఉన్నా హెచ్‌ఆర్ఎంఎస్‌లోని గ్రీవెన్స్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ పరేడ్‌లో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు కుమారస్వామి, రజనీకాంత్, యాదగిరి, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, నవీన్ కుమార్, లింగమూర్తి, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు, ఆర్మ్‌డ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యక్తిగత వివరాలిచ్చి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వ్యక్తిగత వివరాలిచ్చి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. పండుగ షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబర్, మెయిల్ ఐడి వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల భారీన పడితే 1930కు ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సప్‌లో కానీ, ఇన్‌స్టాగ్రామ్‌లో కానీ, ఫేస్‌బుక్‌లో కానీ వీడియో కాల్ చేసి ఫోటోలను న్యూడ్ ఫోటోలుగా మార్ఫింగ్ చేసి బంధువులకు ఫోన్ చేస్తాం, ఫొటోలు పంపిస్తామని, యూట్యూబ్‌లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారని, పార్ట్‌టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చిందని, గిఫ్ట్ వచ్చిందని, కెవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారని తెలిపారు. ఆన్‌లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండటం ఆవశ్యకం అని అన్నారు. సైబర్ నేరాలకు చెక్ పెట్టాలంటే, సైబర్ పోలీసుల సూచనలను పాటించాలని సూచించారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గత కొద్ది రోజుల వ్యవధిలో రిపోర్టు అయిన కొన్ని కేసుల వివరాలను శనివారం వెల్లడించారు. సైబర్ దొంగలు డబ్బు దోచేస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. ఎన్‌సిఆర్‌పిలో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీసు స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారని తెలిపారు.

## జిఎంలతో సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై అన్ని ఏరియాల జిఎంలతో డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ ఫైనాన్స్, పిఅండ్‌పి బలరాం, డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్జీ 2 నుంచి జిఎం ఎ.మనోహర్, ఎస్ఓటూ జిఎం ఎస్.సాంబయ్య, ప్రాజెక్ట్ అధికారి వకీలుపల్లిమైన్ శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ తదితరులున్నారు. అన్ని ఏరియాల జిఎంలతో ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, యాక్షన్ ప్లాన్, ఓవర్ బర్డెన్ తొలగింపు పనులలో వ ం ం ఁ ం గ ం ద ల క ం తీసుకోవాల్సిన చర్యలు, గత నెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్చ, సిహెచ్‌పిలు, ఓసిపి గనుల పురోగతి తదితర విషయాలపై కూలంకషంగా చర్చించారు.

